ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122599

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

సంపుటి 13 : : సంచిక 74 | విజయవాడ, సెప్టెంబరు 14, 1972 గురువారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

చంద్రగోళంలో ఇనుము

మాస్కో, సెప్టెంబర్ 13—సోవియట్ రోదసీ నౌక లూనా-20 చంద్రుడి నరితలంలోని పర్వత ప్రాంతాల నుంచి భూ మండలానికి తెచ్చిన నమూనాలలో ఇనుమునకానవచే పెద్ద బరువులు పుష్కలంగా కనుగొన్నట్లు టాస్ వెల్లడించింది. చంద్రమండలం మీద ఇనుప బరువు పుష్కలమే విషయం రుజువు కావడం చాల ప్రాముఖ్యమైనదని. చంద్ర ఇనుప బరువు గాలిలో వుండగా తుప్పు పట్టదని సోవియట్ వార్తాసంస్థ ప్రకటించింది. భస్మం రాని ఈ రకం ఇనుమును వాడడానికి సూతన పద్ధతులను కనుగొన్నారు. క్రిందటి ఫిబ్రవరిలో చంద్రమండలానికి ప్రయోగించిన లూనా-20 ఇదివరకెన్నడూ లభ్యం కాని నమూనాలన్ని సేకరించింది.

"గరిష్ఠ పరిమితి బిల్లులో మార్పులు ఎవరి ఒత్తిడికి లొంగి చేయలేదు"



"కురవని మేఘం"

ప్రజలకు నిత్యావసరవస్తువులు సరసమైన ధరలకు లభించేటట్టు చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొనగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలియజేశారు.

శాసనమండలిలో చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి స్పష్టీకరణ

తరుచు కరవుకు గురౌతున్న ప్రాంతాల భూములు మినహాయింపుకు సమర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 13—

భూ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లు రూపొందించడంలో వివిధ దశలలో కొన్ని మార్పులు, కూర్పులు చేయడంలో ఎవరి పత్తిడికి లొంగడం జరగలేదని ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నేడు శాసనమండలిలో స్పష్టీకరించారు.

ఈ బిల్లుపై గత రెండు రోజులుగా జరిగిన సాధారణ చర్చకు ముఖ్యమంత్రి సమాధాన మిస్తూ జాయింట్ సెలక్టు కమిటీ స్థాయిలోను, ప్రాంతీయ సంఘం స్థాయిలోను ఎంతో సూక్ష్మంగా, ఎంతో జాగ్రత్తగా బిల్లులోని ప్రతి అంశాన్ని పరిశీలించడం జరిగిందని, అందువల్లనే కొన్ని మార్పులు జరిగాయని వివరించారు.

భూ కమతాల పరిమితి బిలును రాష్ట్ర శాసనమండలి నేటి రాత్రి ఆమోదించింది.

"మేము సహేతుకతను, తర్కానికి మాత్రమే తలవంచడం జరిగింది" అని శ్రీ నరసింహారావు ఉద్ఘాటించారు.

"ఒక వ్యక్తి లేదా ఒక వర్గం వత్తిడికి నేను, నా ప్రభుత్వం ఎన్నడూ తలవంచ లేదు. తలవంచబోము" అని ఆయన స్పష్టంచేశారు.

భూముల వర్గీకరణను, తరచు కరవుకు గురి అయ్యే ప్రాంతాలకు చెందిన భూముల విషయంలో ఇచ్చిన మినహాయింపులను గురించి ముఖ్యమంత్రి మరొకసారి వివరించారు.

జంతకంటె శాస్త్రీయ పద్ధతిలో భూముల వర్గీకరణ చేయడం సాధ్యమైన ఎనిగాని, ఆచరణయోగ్యమైన విషయంగాని కాదని శ్రీ నరసింహారావు చెప్పారు.

"ఇటువంటి అపభ్రంశ బిలువలను అరికట్టడం ప్రజాప్రతినిధులుగా మన బాధ్యత. అందువల్లనే భూమి దక్కించుకోవాలని విడాకులు పుచ్చుకుంటున్న భార్యాభర్తలకు విడాకులు దక్కవచ్చుగాని భూమిదక్కదు" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మిగులు భూమికి పరిహారం

ప్రభుత్వం తీసుకొన్న మిగులు భూమికి చెల్లించే పరిహారం విషయంలో ఢిల్లీ నిర్ణయాలను పాటించామని, అందువల్ల, అసీ ప్రాతిపదికగా పరిహారం ఇవ్వదలచామనే ఆయన అన్నారు.

"రేపు అఖిలభారత స్థాయిలో ఏదైనా మార్పు జరిగితే, దాన్ని పాటించడానికి మేము కూడా సిద్ధమే" అని శ్రీ పి.వి. నరసింహారావు చెప్పారు.

బిలుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

భూ కమతాల పరిమితి బిల్లును అసెంబ్లీ అమోదించిన రూపంలో శాసనమండలి నేటి రాత్రి ఆమోదించింది.

ఆ తర్వాత శాసనమండలి సమావేశం నిరవధికంగా వాయిదా పడింది.

జనసంఘ్ నాయకుని హెచ్చరిక

ఈ బిల్లును శాసనమండలి ఆమోదించడానికి ముందు జనసంఘ్ గ్రూప్ నాయకుడు శ్రీ యజ్ఞ నారాయణ మాట్లాడుతూ ఈ బిల్లు ప్రతివ్యక్తికి నష్టదాయకమని అన్నాడు. వ్యవసాయ రంగాన్ని తారుమారు చేస్తుందని, రాష్ట్రంలో కల్లోల పరిస్థితులను సృష్టిస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ బిల్లు ప్రతి క్లాజులోను పెక్కు లోపాలుకలవని. దాని ఫలితంగా పది చేల ఎకరాల భూమి మాత్రమే మిగులుపుండని పేర్కొంటు అది ఎవరికీ చాలదని శ్రీ యజ్ఞ నారాయణ అన్నాడు.

శ్రీ వై. వి. కృష్ణారావు మద్దతు

ఈ బిల్లు తాము ఆశించిన విధంగా లేనప్పటికీ, భూస్వాముల వత్తిడి ఫలితంగా పెద్ద విబంధనలను నీళ్ళుగార్చి నప్పటికి ఈ బిల్లును తాము హర్షిస్తున్నామని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు పేర్కొన్నారు.

"సంతకాల ఉద్యమం పత్తిడి కాదా" అని ఆయన ప్రశ్నించారు.

భూ కమతాల పరిమితి చట్టం నిబంధనల అమలు సమీక్షకు రాష్ట్రస్థాయిలో చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటుచేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మిగులు భూముల పంపిణీ

ముఖ్యమంత్రి వాగ్దానంచేసినట్టు మిగులు భూములను ఈ పేదాదిరోనుగా పంపిణీ చేయాలని ఆయన కోరారు.

శ్రీ వి. పి. రాఘవాచారి ప్రసంగం

నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచారి మాట్లాడుతూ, ఈ బిల్లు రాష్ట్రంలో భూస్వామ్య వ్యవస్థకు పూర్తిగా స్వస్తిచెప్పజాలదు కాని, కత్తి లాగావున్న వ్యవస్థను కదిలించి వేయగలదని అన్నారు. అందువల్ల రాష్ట్ర నిబంధనలు తాము ఆశించినట్లుగా లేనప్పటికీ, కొన్ని నిబంధనలు భూస్వాములకు అనుకూలంగా వున్నప్పటికీ, దాన్ని తప్పక గ్రూప్ బలపరచస్తున్నదని ఆయన అన్నారు.

అంతకు ముందు క్లాజువారి చర్చ సందర్భంలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలన్నింటినీ సభ తోసిపుచ్చారు.

సాధారణ చర్చకు సమాధాన మిచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వెళ్ళిపోయిన తర్వాత సభ్యులు లేవనెత్తిన పెక్కు అంశాలకు న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ. జనారెడ్డి బదులు చెప్పారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ గుంటూరు బాపనయ్య ప్రసంగిస్తూ, ఈబిల్లును కమ్యూనిస్టు పార్టీ పరిశీలించి సమర్థించ జాలనని, జనసంఘంవలె ప్రతిపక్షటించజాలనని, దానికి కారణం తాను తీవ్రమైన భూ సంస్కరణలు రావాలని కోరడమేనని అన్నారు.

కొబ్బరితోటల విషయంలో 30 ఎకరాల పరిమితికి అనుమతించడాన్ని ఆయన విశేషంగా విమర్శించారు.

ఈ బిల్లును న్యాయస్థానం కొట్టివేయడం తథ్యమని జనసంఘ సభ్యుడు శ్రీ వి. రామారావు పేర్కొన్నాడు.

ఈ బిల్లును రక్తపాతం, గందరగోళం కోరుతున్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల కోర్కెలపై రూపొందించి, ఆమోదించడం జరిగిందని శ్రీ రామారావు విమర్శించారు. దీనిపై శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి కూడా ప్రసంగించారు.

ప్రభుత్వ జలాశయాల క్రింద సాగయే కొన్ని కొన్ని తరగతుల భూములకు, మరి కొన్ని తరగతుల మెట్టభూములకు ప్రాంతీయ

(మిగతా 3 వ పేజీలో)

32 వందల కోట్ల వ్యయంతో విద్యాభివృద్ధి కార్యక్రమం

అయిదవ ప్రణాళికలో అమలుకు కేంద్ర విద్యాశాఖచే రూపకల్పన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13—

కేంద్ర విద్యా, సాంఘిక సంక్షేమశాఖ, అయిదవ ప్రణాళికలో అమలు జరిపే నిమిత్తం 32 వందల కోట్ల రూపాయలు ఖర్చుఅయ్యే విద్యాభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించింది.

ఈ కార్యక్రమం సాంఘిక పరివర్తనకు, ఆర్థికాభివృద్ధికి, సోషలిజం వైపు దేశ పురోగమనాన్ని త్వరితం చేయడానికి తోడ్పడుతుందని భావిస్తున్నారు.

1974 ఏప్రిల్ ఒకటవ తేదీన ప్రారంభమయే అయిదవ ప్రణాళికకోసం రూపొందించబడిన ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 18, 19 తేదీలలో ఇక్కడ సమావేశమయే కేంద్ర విద్యా సలహామండలి పరిశీలిస్తుంది.

సమగ్ర విద్యాభివృద్ధి కార్యక్రమం ప్రతిపాదనకు సంబంధించి వివరాలు తయారు చేసే కార్యక్రమం ఈ సంవత్సరంలో మిగిలిన కాలంలోను వచ్చే సంవత్సరంలోను జరుగుతుంది.

విద్యాభివృద్ధి కార్యక్రమాలలో మొత్తం 12 ప్రధానమైన లక్ష్యాలు వున్నాయి.

ఆధునిక బోధన పద్ధతుల ద్వారా, పరీక్షల సంస్కరణల ద్వారా పాఠ్యపుస్తకాల అభివృద్ధి వంటి చర్యలద్వారా విద్యావిధానంలో మార్పులు తెస్తారు.

ప్రమాణాల పెంపుదలకోసం ప్రతి జిల్లాలోను ఒక ఆదర్శ సమగ్ర వికాసకరి పాఠశాల, ప్రతి బ్లాకులోను ఒక ఆదర్శ ప్రాథమిక పాఠశాలను నెలకొల్పుతారు.

దేశంలోని అన్ని పాఠశాలలకు, కాలేజీలకుఒకేవిధమైన విధానాన్ని అవలంబిస్తారు. జాతీయ స్కాలర్‌షిప్ విధానాన్ని అభివృద్ధిపరుస్తారు. 14-25 సంవత్సరాల మధ్య వయస్సువారికి అభివృద్ధి కార్యక్ర

(మిగతా 3 వ పేజీలో)

"హనుమంతయ్య గారు కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళనకు దైవప్రార్థనలు మొదలు పెడతారట."

"ఈ పని ఇదివరకే చేసి వుంటే ఎవరికీ బాధ వుండేది కాదు గదా".

ఒరిస్సాలో విమానాల ద్వారా ఆహారం సప్లయి

వరదలలో చిక్కుపడిన గ్రామాలకు

భువనేశ్వర్, ఆగస్టు 13—

పూరి, గంజాం జిల్లాలలో తుపాను, ఉప్పెన మూలంగా నీటి మధ్య చిక్కుకుపోయిన గ్రామాలలో ప్రజలకోసం ఆహారపదార్థాలను విమానాలద్వారా జారవిడుస్తున్నారు.

ఈ కార్యక్రమం కోసం ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి హెలికాప్టర్‌ను రప్పించారు. ఇంకొక హెలికాప్టర్ కోసంకూడా విజ్ఞప్తిచేశారు.

ఈ విషయాలను ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీసత్పతి తుపాను బాధిత ప్రాంతాలను విమానం నుంచి సందర్శించడానికి వెళ్ళబోయే ముందు విలేకరులతో చెప్పారు.

చాలినన్ని విడులు, బియ్యం, ఇతర సరవరాలు అందజేయవలసిందిగా కేంద్రాన్ని కోరినట్టు ఆమె చెప్పారు.

అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం నిధులు, సహాయ వస్తువులు సప్లయిచేయాలని తాను గత రాత్రి ప్రధాని శ్రీమతి గాంధికి "టెలెక్స్" సందేశం పంపినట్టు కూడా శ్రీమతి సత్పత్తి వెల్లడించారు.

ఆహారధాన్యాలు త్వరగా సరవరా అయేటట్టు చూడవలసిందిగా ఆహార మంత్రి శ్రీ ఫకృద్దీన్ అలీఅహ్మద్‌కుకూడా సందేశం పంపారు.

కోస్తా జిల్లాలు గంజాం, పూరి, కటక్, బాలసోర్‌లకు ఆహారధాన్యాలు, ఇతర సహాయక వస్తువులు పంపినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రధాని పర్యటన

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సెప్టెంబర్ 20, 21 తేదీలలో ఒరిస్సాలో పర్యటిస్తారని శ్రీమతి సత్పతి చెప్పారు.

ప్రధాని తుపాను బాధిత ప్రాంతాలను సందర్శిస్తారని ఆమె చెప్పారు.

వరదలలో ఇరువురి మరణం

పొంగి పొరలుతున్న కాంతియా, సపువా నదులలో ఇరువురు మరణించినట్టు అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది

అనధికార వార్తలనుబట్టి ఎనిమిది మంది జాడ తెలియడంలేదని తెలుస్తున్నది.

భారీ వర్షాల మూలంగా ఈ రెండు నదులు పొంగడంతో మొత్తం 20 గ్రామాలు నీటిమధ్య చిక్కుపన్నట్టు జిల్లాలనుంచి అందుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది.

మహానది, కౌర్‌జోడి నదులుకూడా వరదలు వచ్చినవి. కాని అవి తగ్గుముఖం పట్టినవి.

మొత్తం 16 మంది మృతి

ఒరిస్సా కోస్తా జిల్లాలలో తుపాను, భారీ వర్షాల మూలంగా 16 మంది మరణించినట్టు తాజా అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

బంగ్లా మంత్రి ఢిల్లీ రాక

ఇందిర-రహమాన్ చర్చలలో పాల్గొనేందుకు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13— భారత, బంగ్లా ప్రధానుల మధ్య రేపు జరుగనున్న చర్చలలో పాల్గొనే నిమిత్తం బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి శ్రీ సమద్ నేడిక్కడికి చేరుకున్నారు.

బంగ్లా ప్రధాని రహమాన్ రేపు ఉదయం 10.30 గంటలకు ఇక్కడికి రానున్నారు. ఈయన ప్రధాని ఇందిరా గాంధితో చాల ముఖ్యమైన విషయాలపై చర్చలు జరుపనున్నారు.

కేరళ డి. ఎం. కె. కూటమి రాష్ట్ర స్వపరిపాలనపై అక్టోబరు రెండవవారంలో కొట్టాయంలో గోష్ఠి ఏర్పాటు చేస్తున్నట్టు మద్రాసు వార్త.

దక్షిణ రైల్వే సిబ్బంది సమ్మె

రైళ్ళు నడపడానికి ఎనిమిది సైనిక దళాల తరలింపు

సమ్మె విరమించనిదే ప్రతినిధులతో చర్చలు జరగబోవని రైల్వేబోర్డు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—

దక్షిణ మధ్య రైల్వేలో రైళ్ళు నడపడానికిగాను వివిధ ప్రాంతాలకు చేరుకొనవలసిందిగా పదాతి దళానికి చెందిన ఎనిమిది నిపుణుల కంపెనీలను ఆదేశించినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

రైళ్ళు నడపడంలో ఇప్పటికే రెండు కంపెనీలు నిమగ్నమై వున్నాయి.

దక్షిణ రైల్వే ప్రాంతంలోగల తమ సర్క్యు రైళ్ళలో 90 శాతంవరకు విన్న నడిపింత గరిగినట్టు రైల్వే అధికారి ప్రకటించారు.

విన్న 40 గూడ్సు రైళ్ళు నడిచాయి. దీనితో మొత్తం 480 కి 407 గూడ్సు రైళ్ళు నడుస్తున్నట్టు అయింది.

కడచిన పది రోజులకంటె గా సమ్మెకు దూరంగావున్న ఉద్యోగులు సమ్మె విరమించి దక్షిణ రైల్వేలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే వరకు ఉద్యోగుల ప్రతినిధులతో చర్చలు జరిపేదిలేదని రైల్వేబోర్డు అధికారులు పునరుద్ఘాటించారు.

దక్షిణ రైల్వే లోకో రన్నింగ్‌స్టాఫ్ సమ్మె ప్రారంభించి నేటికి 11 రోజులు.

సాధ్యమైనన్ని మెయిల్, ఎక్స్‌ప్రెస్, పాసెంజర్ రైళ్ళను నడపడానికి దక్షిణ రైల్వే ఉద్యోగులు చర్యలు గైకొనినట్టు బోర్డు అధికారులు ప్రకటించారు.

మొత్తం 90 ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్ళు ప్రకటించారు.

"ఇటువంటి అపభ్రంశ బిలువలను అరికట్టడం ప్రజాప్రతినిధులుగా మన బాధ్యత. అందువల్లనే భూమి దక్కించుకోవాలని విడాకులు పుచ్చుకుంటున్న భార్యాభర్తలకు విడాకులు దక్కవచ్చుగాని భూమిదక్కదు" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

మిగులు భూమికి పరిహారం

ప్రభుత్వం తీసుకొన్న మిగులు భూమికి చెల్లించే పరిహారం విషయంలో ఢిల్లీ నిర్ణయాలను పాటించామని, అందువల్ల, అసీ ప్రాతిపదికగా పరిహారం ఇవ్వదలచామనే ఆయన అన్నారు.

"రేపు అఖిలభారత స్థాయిలో ఏదైనా మార్పు జరిగితే, దాన్ని పాటించడానికి మేము కూడా సిద్ధమే" అని శ్రీ పి.వి. నరసింహారావు చెప్పారు.

బిలుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

భూ కమతాల పరిమితి బిల్లును అసెంబ్లీ అమోదించిన రూపంలో శాసనమండలి నేటి రాత్రి ఆమోదించింది.

ఆ తర్వాత శాసనమండలి సమావేశం నిరవధికంగా వాయిదా పడింది.

జనసంఘ్ నాయకుని హెచ్చరిక

ఈ బిల్లును శాసనమండలి ఆమోదించడానికి ముందు జనసంఘ్ గ్రూప్ నాయకుడు శ్రీ యజ్ఞ నారాయణ మాట్లాడుతూ ఈ బిల్లు ప్రతివ్యక్తికి నష్టదాయకమని అన్నాడు. వ్యవసాయ రంగాన్ని తారుమారు చేస్తుందని, రాష్ట్రంలో కల్లోల పరిస్థితులను సృష్టిస్తుందని ఆయన హెచ్చరించారు.

ఈ బిల్లు ప్రతి క్లాజులోను పెక్కు లోపాలుకలవని. దాని ఫలితంగా పది చేల ఎకరాల భూమి మాత్రమే మిగులుపుండని పేర్కొంటు అది ఎవరికీ చాలదని శ్రీ యజ్ఞ నారాయణ అన్నాడు.

శ్రీ వై. వి. కృష్ణారావు మద్దతు

ఈ బిల్లు తాము ఆశించిన విధంగా లేనప్పటికీ, భూస్వాముల వత్తిడి ఫలితంగా పెద్ద విబంధనలను నీళ్ళుగార్చి నప్పటికి ఈ బిల్లును తాము హర్షిస్తున్నామని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు పేర్కొన్నారు.

"సంతకాల ఉద్యమం పత్తిడి కాదా" అని ఆయన ప్రశ్నించారు.

భూ కమతాల పరిమితి చట్టం నిబంధనల అమలు సమీక్షకు రాష్ట్రస్థాయిలో చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటుచేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మిగులు భూముల పంపిణీ

ముఖ్యమంత్రి వాగ్దానంచేసినట్టు మిగులు భూములను ఈ పేదాదిరోనుగా పంపిణీ చేయాలని ఆయన కోరారు.

శ్రీ వి. పి. రాఘవాచారి ప్రసంగం

నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ వి. పి. రాఘవాచారి మాట్లాడుతూ, ఈ బిల్లు రాష్ట్రంలో భూస్వామ్య వ్యవస్థకు పూర్తిగా స్వస్తిచెప్పజాలదు కాని, కత్తి లాగావున్న వ్యవస్థను కదిలించి వేయగలదని అన్నారు. అందువల్ల రాష్ట్ర నిబంధనలు తాము ఆశించినట్టుగా లేనప్పటికీ, కొన్ని నిబంధనలు భూస్వాములకు అనుకూలంగా వున్నప్పటికీ, దాన్ని తప్పక గ్రూప్ బలపరచస్తున్నదని ఆయన అన్నారు.

అంతకు ముందు క్లాజువారి చర్చ సందర్భంలో ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలన్నింటినీ సభ తోసిపుచ్చారు.

సాధారణ చర్చకు సమాధాన మిచ్చిన వెంటనే ముఖ్యమంత్రి వెళ్ళిపోయిన తర్వాత సభ్యులు లేవనెత్తిన పెక్కు అంశాలకు న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ. జనారెడ్డి బదులు చెప్పారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ గుంటూరు బాపనయ్య ప్రసంగిస్తూ, ఈబిల్లును కమ్యూనిస్టు పార్టీ పరిశీలించి సమర్థించ జాలనని, జనసంఘంవలె ప్రతిపక్షటించజాలనని, దానికి కారణం తాను తీవ్రమైన భూ సంస్కరణలు రావాలని కోరడమేనని అన్నారు.

కొబ్బరితోటల విషయంలో 30 ఎకరాల పరిమితికి అనుమతించడాన్ని ఆయన విశేషంగా విమర్శించారు.

ఈ బిల్లును న్యాయస్థానం కొట్టివేయడం తథ్యమని జనసంఘ సభ్యుడు శ్రీ వి. రామారావు పేర్కొన్నాడు.

ఈ బిల్లును రక్తపాతం, గందరగోళం కోరుతున్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల కోర్కెలపై రూపొందించి, ఆమోదించడం జరిగిందని శ్రీ రామారావు విమర్శించారు. దీనిపై శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి కూడా ప్రసంగించారు.

ప్రభుత్వ జలాశయాల క్రింద సాగయే కొన్ని కొన్ని తరగతుల భూములకు, మరి కొన్ని తరగతుల మెట్టభూములకు ప్రాంతీయ

(మిగతా 3 వ పేజీలో)

విమానం కూలి 28 మంది మృతి

ఖట్మండూ సమీపంలో

ఖట్మండూ, సెప్టెంబర్ 13— నేపాల్ వైమానికదళానికి చెందిన డి. సి. 3 విమానం నేడు ఇక్కడకు 18 మైళ్ళ దూరంలోని భూతిలేల్ సమీపంలో కూలిపోగా అందులోవున్న 28 మరణించారు.

ఆ విమానంలో వున్నవారందరూ శిక్షణ పొందుతున్న పారాట్రూపర్స్ అని తెలుస్తున్నది.

విమానం కూలిపోయిన స్థలంలో 26 మృతదేహాలను కనుగొన్నారు. మిగతా ఇద్దరు ఖట్మండూలోని సైనిక ఆస్పత్రిలో మరణించారు.

ఆ విమానం క్రిందగా ఎగురుతూ పారాట్రూపర్లను దించుతుండగా హెచ్ఎస్ విమర్శక్తి తీగలకు కొట్టుకొని కూలిపోయినట్టు తెలుస్తున్నది. ఆ విమానం పైలట్ పేరు ఎం. ఎ. సి. కింగ్ అని. ఆయన భారతీయుడని తెలుస్తున్నది.

ప్రమాదం జరిగిన స్థలానికి రాజు వీరేంద్ర, సైనిక సిబ్బంది ప్రధానాధికారికొరకలసి హెలికాప్టర్‌లో వెళ్ళారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అనుబంధ పరిశ్రమలు

అభివృద్ధి పథకం రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వంచే సంఘం నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 13—

విశాఖలో ఏర్పాటుచేయనున్న ఉక్కు ఫ్యాక్టరీ అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ఒక పథకాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.ఎస్. అచంట కన్వీనర్‌గా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఆ సంఘంలో ఈ క్రిందివారు కూడా సభ్యులుగా వున్నారు:

పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. లూథర్, కేంద్ర ఉక్కు, గనుల మంత్రిత్వ శాఖ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ జి. ఎస్. పురి, హిందుస్థాన్ ఉక్కు కంపెనీ (దుర్గాపూర్), భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ, లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, వాణిజ్య, పరిశ్రమల మండలం సమాజ్య ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల సంఘం అధ్యక్షుడు (విజయవాడ), ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ నియమించేవ్యక్తి, ఆంధ్రవిశ్వవిద్యాలయ విద్యార్థుల ప్రతినిధి. విశాఖకు చెందిన పారిశ్రామికవేత్త ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి ప్రతినిధిని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నియమిస్తారు. విశాఖకు చెందిన పారిశ్రామికవేత్తను విశాఖ జిల్లా కలెక్టర్ నియమిస్తారు.

మంచి అనుబంధ పరిశ్రమలను సూచించడం, వాటి ఉత్పత్తి శక్తి, వాటిని ఎక్కడ, ఎప్పుడు స్థాపించాలి, వాటికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించవలసిన కనీస సౌకర్యాలు సూచించడం, అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి హామీగా రాష్ట్ర ప్రభుత్వం, దానికి చెందిన అభివృద్ధి సంస్థలు తీసుకోవలసిన చర్యలు, కార్యక్రమాలు సిఫారసుచేయడం, అప్పుడప్పుడు అనుబంధ పరిశ్రమల పురోగతిని పరిశీలించి, వాటి పురోగతికి తగినచర్యలను సూచించడం, అందుకు సంబంధించిన అందరి సమన్వయ కృషిద్వారా సూచనలు అమలు జరిగేటట్టు చూడడం ఆ సంఘం పరిశీలనాంశాలు.

ఆ సంఘం తమ నివేదికను ఆరు నెలల లోపల సమర్పిస్తుంది. ఆ తరువాత అప్పుడప్పుడు పరిస్థితిని పరిశీలించి, సిఫారసులు చేస్తుంటుంది.

మంత్రుల హామీల అమలులో అలస్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13—మంత్రులు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న విలంబనంపట్ల హామీల సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది.

1971-72 సంవత్సరానికి కమిటీ సమర్పించిన నివేదికను శాసన మండలిలో శ్రీ ఎస్. వెంకట్రూపరెడ్డిదసమర్పించారు.

మొత్తంమీద హామీల అమలు సంతృప్తికరంగాలేదని ఆ నివేదికలో పేర్కొన్నారు.

1972 సెప్టెంబర్ 14 గురువారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద శుద్ధ షష్ఠి
షష్ఠి: ఉ॥ 8—08 అనూరాధ: రా॥ 10—46
వర్జ్యం: లేదు

• • • •

1972 సెప్టెంబర్ 15 శుక్రవారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద శుద్ధ సప్తమి
సప్తమి: ఉ॥ 11—35 జ్యేష్ఠ: రా॥ 1—37
వర్జ్యం: ఉ॥ 6—02 నుంచి 7—49 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ధరల అదుపు సమస్య

ప్రస్తుతం మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎదుర్కొంటున్న ఏకైక తీవ్ర సమస్య నిత్య జీవితావసర వస్తువుల ధరలను అదుపు చేయడం. ఈ సమస్య పరిష్కారంలో వాటి జయాపజయాలను బట్టే ప్రజలు వాటి మొత్తం జయాప జయాలను అంచనా వేస్తారు.

ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి, అవి ఏటేటా పెరుగుతున్నాయి. ఈ ఏడాది అవి మరింతగా పెరిగాయి, ముఖ్యంగా ఇటీవలి వారాలలో—దానికి దుర్భిక్షం కారణమనండి, మరొకటి అనండి—ఇంకా ఎంతగానో పెరిగాయి.

ధరల పెరుగుదలను గురించి ప్రభుత్వ నాయకులు ఆందోళన ప్రకటిస్తూనే వున్నారు. వాటి అదుపును గురించి తాము తీవ్రంగా ఆలోచిస్తున్నట్టు చెబుతూనే వున్నారు. ఏవేవో వాగ్దానాలు చేస్తున్నారు, చర్యలు గైకొంటున్నట్టు చెబుతున్నారు. కాని, ఈ సమస్య స్వరూప స్వభావాలు, దాని పరిష్కార మార్గాలు మాత్రం ఎవరికి అంతుపట్టడం లేదు.

కేంద్రంలో అధికారపక్షమైన కాంగ్రెసు ధరల పెరుగుదల సమస్యపై ఇప్పటి కెన్ని తీర్మానాలు చేసివుంటుందో లెక్కవేయడమైనా కష్టమే. కాని, వాటిలో ఏ ఒక్కటీ తీర్మానాల దశనుదాటి ఆచరణ రూపం ధరించిన పుణ్యాన పోలేదు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మొన్న న్యూఢిల్లీలో సమావేశమై తమ తీర్మానాల పరంపరకు మరొకదాన్ని చేర్చింది. పూర్వపు వాటికంటె మొన్నటిది కొంత నిర్దిష్టంగా, అసందిగ్ధంగా వున్నమాట నిజమే. కాని, ఉత్తమ తీర్మానాలను, ఉత్తమ సూచనలను చేయడం వేరు, వాటిని అమలు చేయడం వేరు.

ప్రజల నిత్యజీవితావసర వస్తువు లన్నింటికి పాక్షికంగా రేషనింగ్ పెట్టాలన్నది మొన్న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానపు సారాంశం. పట్టణాలు, పల్లెలు అనే భేదం లేకుండా మొత్తం దేశంలో చౌక ధరల దుకాణాలను నెలకొల్పాలని, వాటి ద్వారా సరసమైన, నిర్ణీతమైన ధరలకు బియ్యం, గోధుమ, చక్కెర మాత్రమే కాక, వస్త్రాలు, కిరోసిన్, సైకిలు టైర్లు, ట్యూబులు, బ్యాటరీ సెల్స్, బ్లేడులు, మందులు మొదలైన సమస్త నిత్య జీవితావసర వస్తువులను కూడా విక్రయించాలని వర్కింగ్ కమిటీ సూచిస్తున్నది. ఇందుకు రేషనింగ్ కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టాలని అది కోరుతున్నది.

కాగితంమీద ఇంతకంటె ఆకర్షణీయమైన సూచన, సామాన్య ప్రజలకు నోరూరించగల సూచన వేరొకటి వుండదు. కాని, దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదిస్తాయా? దాని ఆచరణ బాధ్యతను వహిస్తాయా? అందులో అవి విజయం పొందగలవా? ఇవి వేచిచూడవలసిన విషయాలు.

ధరలను అదుపుచేయడానికి కొంతకాలం క్రిందట మన ప్రభుత్వాలు సూపర్‌బజార్ల పథకాన్ని తలపెట్టాయి. కాని, దానివల్ల ఆశించిన ఫలితాలు చేకూరలేదు. దేని కదిగా సూపర్‌బజార్లు విజయవంతమై వుండవచ్చుగాని, వాటి ప్రభావం మార్కెట్ ధరలపై పడలేదు. ధరలు యథాప్రకారం పెరుగుతూనే పోయాయి.

సూపర్‌బజార్లు పెద్దపట్టణాలకు మాత్రమే పరిమితం కావడం, అవి కూడా పట్టణాల జనాభాలో ఒక స్వల్ప శాతం ప్రజల అవసరాలను మాత్రమే తీర్చగలగడం ఇందుకు ముఖ్యకారణం కావచ్చు. ఇప్పుడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మొత్తం దేశంలో చౌకధరల దుకాణాలను నెలకొల్పాలని సూచించింది.

ఇట్టి దుకాణాలను ప్రతిపట్టణంలో, ప్రతి పల్లెలో కనీసం జనాభాలో అత్యధిక శాతానికి ఉపయోగపడే విధంగా, విరివిగా నెలకొల్పితే వాటి ప్రభావం మార్కెట్ ధరలపై పుండగలదనే ఆశ కలుగుతున్నది. కాని, ఇందుకు మన ప్రభుత్వాలు బ్రహ్మాండమైన యంత్రాంగాన్ని సృష్టించవలసి వుంటుంది. నిత్యావసర వస్తువుల నేకరణ, పంపిణీ ఎంతో భారీ ఎత్తున జరపవలసి వుంటుంది. ప్రస్తుతం బియ్యపు చౌక దుకాణాల నిర్వహణకే రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్థమైన యంత్రాంగం లేదు. అవి సంతృప్తికరంగా నడపడంలేదన్న ఫిర్యాదులు వినవస్తున్నాయి. అయినప్పుడు, పెక్కు రకాల వస్తువుల నేకరణ, విక్రయాల బాధ్యతను మన ప్రభుత్వాలు స్వీకరించి, నెగ్గుకు రాగలవా? ప్రభుత్వం అడుగుపెట్టిన ప్రతిరంగంలో అసమర్థత, అవినీతి తాండవిస్తున్నట్టు విమర్శలున్నాయి. ఇందుకు సరికొత్త ఉదాహరణ ఇటీవల ఆహార వాణిజ్య సంస్థపై పచ్చిన విమర్శలు. ఇట్టివి రాకుండా మన ప్రభుత్వాలు మొత్తం దేశంలో ఇట్టి బృహత్కార్యక్రమాన్ని నిర్వహించగలవా?

కనుకనే, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం ఎంత ఆకర్షణీయంగా తోచినప్పటికి ఆచరణలో అది ఎంతవరకు విజయవంతం కాగలదోనన్న సందేహం ఉదయించక తప్పదు. మనకు కొరవడినవి ఉత్తమ తీర్మానాలు కావు, ఉత్తమ సూచనలు కావు, వాటిని విజయవంతంగా అమలు చేయగల శక్తి సామర్థ్యాలే.

భారత నౌకా ఉద్యోగుల యూనియన్ కొత్త అధ్యక్షుడు

బొంబాయి, సెప్టెంబర్ 13— పోర్టు, డాక్ వర్కర్ల అఖిలభారత సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి భారత నౌకా వుద్యోగుల యూనియన్ అధ్యక్షుడుగా నిన్న జరిగిన సమావేశంలో ఎన్నికైనారు.

శ్రీ కులకర్ణి మాట్లాడుతూ, మూడవ పేకమిషన్ నివేదికను వెంటనే ప్రచురించాలని కోరారు. డాక్‌యార్డ్ వుద్యోగులకు కనీసపు బోనస్ సౌకర్యాన్ని విస్తరించ చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

బంగ్లాదేశ్‌లో జనరల్ ఎన్నికలు

సెప్టెంబర్ 15వ తేదీన అధికార ప్రకటన సంభవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13— బంగ్లాదేశ్ చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ జస్టిస్ మహమ్మద్ ఇద్రీస్ సెప్టెంబర్ 15వ తేదీన మొదటి జనరల్ ఎన్నికల కార్యక్రమాన్ని ప్రకటించగలరని భావిస్తున్నట్టు బంగ్లాదేశ్ రేడియో తెలియజేసింది.

జస్టిస్ ఇద్రీస్ నిన్న ఢాకాలో మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలను సిద్ధంచేయడానికి రెండు అంచెలతో కూడిన కార్యక్రమానికి ఎలెక్షన్ కమిషన్ తుది రూపమిచ్చినట్టు. రెండవ పట్టం— నియోజక వర్గాల విభజన కార్యక్రమం రాజ్యాంగం అమలులోకి రాగానే ప్రారంభంకానున్నట్టు తెలియజేశారు.

ఒరిస్సా పడవ ప్రమాదంలో 10 మంది మృతి

భువనేశ్వర్, సెప్టెంబర్ 13— సంబల్‌పూర్ జిల్లాలోని హీరాకుడ్ రిజర్వాయర్‌లో జరిగిన బోటు ప్రమాదంలో పదిమంది మృతదేహాలు అభ్యమయ్యాయని, 13 మంది ఊడ తెలియడం లేదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పథి నిన్న అసెంబ్లీలో చెప్పారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ చింతామణి జీనా, మరి అయిదుగురు అడిగిన ప్రశ్నకు ఆమె జవాబిస్తూ, ఈ దుర్ఘటన గతనెల 27న జరిగిందన్నారు. 23 మందితో వెడుతున్న ఒక బోటు రిజర్వాయర్‌లో తుపాను మూలంగా మునిగిపోయింది.

దేశంలో అశాంతికి 'గ్రాండ్ అలయన్స్' కారణం

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆరోపణ: సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ గోరే ఖండన

పెచ్చరిల్లుతున్న హింసా చర్యల గురించి రెండు గంటలసేపు కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—

దేశంలో నేడు ప్రబలివున్న అశాంతికి "గ్రాండ్ ఎలయెన్స్" (పాత కాంగ్రెస్, ఎస్.ఎస్.పి., జనసంఘ్, స్వతంత్ర) పార్టీలే కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ చేసిన ఆరోపణను సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ గోరే నేడు ఖండించారు.

ఈ ప్రకటన శ్రీ శర్మ నిర్వహిస్తున్న పదవికి గౌరవం తెచ్చిపెట్టగలది కాదని శ్రీ గోరే అన్నారు.

తమ తప్పిదాలకు ఇతరులను నిందించడంవంటిది ఇది అని శ్రీ గోరే అన్నారు.

పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో మాదిరిగానే ప్రతిదానికి కుట్ర అనే భూతం చూపుతున్నారని, దురదృష్టవశాత్తు ప్రతిపక్షాల నుంచి వస్తున్న ప్రజాస్వామికమైన సవాలుకూడా శ్రీ శర్మ నుంచి ఇదేరకమైన "భూతం" కారణంగా చూపుతున్నారని శ్రీ గోరే అన్నారు.

వర్కింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ప్రస్తుత అశాంతి పరిస్థితికి కనీసం ఒక్క కారణమైనా పేర్కొన్నట్టు తెలిసిందని, పెరిగిపోతున్న ధరల భారంవల్ల సామాన్యుని బ్రతుకు అధ్వాన్నమవుతున్నదని ఆమె అన్నారని శ్రీ గోరే చెప్పారు.

ఛేతి, దుర్గాపూర్‌లాంటి చోట్ల జరిగిన సమ్మెలలో కొన్నింటిని రెచ్చగొట్టినది వాటికి నాయకత్వం వహించినది కాంగ్రెసుకు విధేయులమని చెప్పుకొంటున్న పెద్దలేనని కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శర్మ గుర్తించడం మంచిదని శ్రీ గోరే అన్నారు.

విప్లోలీలో గోద్రెజ్ సంస్థ ఆవరణలో జరిగిన దౌర్జన్యపూరితమైన ప్రదర్శనలు ఇద్దరు ప్రముఖ కాంగ్రెస్ వాదులమధ్య కమ్ముకొనిన ఫలితమేనని శ్రీ గోరే చెప్పారు.

ఇక తమిళనాడులో చూడాం: ఈనాడు ఏ గ్రాండ్ అలయెన్స్ దేశంలో అశాంతి సృష్టించడానికి కుట్రపన్నినదని శ్రీ శర్మ ఆరోపిస్తున్నారో అదే అలయెన్స్ పార్టీలతో చేతులుకలిపి శ్రీ శర్మ పార్టీ (అధికార కాంగ్రెస్) తమిళనాడులో రైతు ప్రదర్శనలు నిర్వహించినదని శ్రీ గోరే విమర్శించారు.

ఇంతకు అసలు వాస్తవమేమంటే, తాను ప్రజల కిచ్చిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ మోరంగా విఫలమైనందున ప్రజాదాహళ్యం తమ స్వంత చొరవపై కదలబారుతున్నదని శ్రీ గోరే అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడంలోనే గాక నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో, ఉత్పత్తిని పెంచడంలోను, గుప్త ధనాన్ని వెలికితీయడంలో, జాతీయద్యాంపులవనరులను బాపుల త్రవ్వకం వంటి సాంఘిక సంక్షేమ పథకాలకు వినియోగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనదని చెప్పారు.

హామీలకు, ఆచరణకు మధ్య ఇంత అంతరం వున్నందుననే, దేశవ్యాప్తంగా ప్రజలలో అశాంతి ప్రజ్వరిల్లిపోతున్నదని శ్రీ గోరే పేర్కొన్నారు.

సంతోషం పరిష్కారానికి కాని లేదా తన పార్టీ చిత్తశుద్ధి గురించి సామాన్య భారతీయుణ్ణి నమ్మించడానికిగాని శ్రీ శర్మ లేవదీస్తున్న భూతం ఏ రకంగాను తోడ్పడజాలదని శ్రీ గోరే అన్నారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆరోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13— "దేశంలో గందరగోళం సృష్టించేందుకే గ్రాండ్ ఎలయెన్స్ పార్టీలో బాగా ఆలోచించి కుట్ర పన్నినదని, ఫలితమే నేడు దేశంలో అశాంతి పరిస్థితి" అని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు ఆరోపించింది. ఈ ప్రయత్నాలవల్ల పార్టీ ప్రభుత్వాలన్నీ రాష్ట్రాలలో అప్రతిష్ఠంగా వుండాలని పొచ్చరించింది.

"గ్రాండ్ ఎలయెన్స్ పార్టీలుగా పాత కాంగ్రెసు, జనసంఘ్, స్వతంత్ర, సంయుక్త సోషలిస్టు పార్టీలను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శర్మ పేర్కొన్నారు.

ఈ పార్టీలు గత లోకసభ ఎన్నికల సందర్భంగా అధికార పక్షానికి వ్యతిరేకంగా ఎన్నికల పొత్తు కుదుర్చుకున్నాయి. కాగా ఇప్పుడీ పార్టీలు తిరిగి దేశ ప్రజలు ఎదుర్కొంటున్న చిక్కులను స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకొనడానికి ప్రయత్నిస్తున్నవని శ్రీ శంకర్‌దయాళ్ శర్మ అన్నారు.

నేడు దేశంలో పెచ్చరిల్లుతున్న హింసా చర్యల గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ రెండు గంటలసేపు చర్చించింది. ఈ విషయమై తన తరఫున ఒక ప్రకటన చేయడానికి శ్రీ శర్మకు వర్కింగ్ కమిటీ అధికారం యిచ్చింది.

నక్షత్రజని ఎరువుల పంపిణీ

విజయవాడ, సెప్టెంబర్ 13— కృష్ణా జిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావుమొన్న ఉదయం విజయవాడ ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులనందరినీ పిలిపించి, నక్షత్రజని ఎరువులను రైతులకు కంట్రోలు ధరకు సరఫరా చేయాలని ఉత్తరువులు జారీచేశాడు.

డీలర్ల వద్ద వున్న నక్షత్రజని ఎరువుల స్టాకు వివరాలను తీసుకొని పర్మిట్లమీద రైతులకు ఎరువులను అందేటట్టు చూశారు.

1338 నాటికే తెలుగు, కన్నడలకు ఉమ్మడి లిపి?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13— 1338 ఆ ప్రాంతాలలో తెలుగు, కన్నడ భాషలకు ఏకలిపి వున్నదా?

విజయనగర సామ్రాజ్య స్థాపకులలో ఒకరైన బుక్కరాయల కాలం నాటి ఒక శిలాశాసనం దొరకడంలో ఈ సమస్య ఇప్పుడు ముందుకు వచ్చింది. ఇటీవలనే ఈ శాసనం మైసూర్ రాష్ట్రంలోని గౌరిబిదనూర్ వద్ద త్రవ్వకాల సందర్భంగా దొరికింది.

ఈ విషయం, రెండు భాషలకు ఉమ్మడిలిపి ప్రాధాన్యం గురించి విశేషంగా ప్రచారం చేసున్న మైసూర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ కె. సుబ్బరామప్ప పత్రికల వారికి వెల్లడించారు.

ఈ శాసనం, ఆనాటి ఒక హైడ్రాలిక్ ఇంజనీర్ నైపుణ్యాం వెల్లడిస్తున్నది. ఈయన పెన్నార్ నదినీటిని 45 మైళ్ళ దూరంలో వున్న పెనుగొండ వద్ద శ్రీ వీర చెరువు వరకు పారేటట్టు చేశారు. శ్రీ వీర రాయలసీమలో విజయనగర పాలకులకు వేసవి రాజధానిగా వుండేది.

"ఈ శాసనంలో వాడిన లిపి కన్నడమూ, తెలుగూ. బహుశా 1338 నాటికే, అంటే ఈ శాసనం కాలం నాటికే రెండు భాషలకు ఒక ఉమ్మడి లిపి వుండి వుండాలి. ఈ శాసనం విజయనగర పాలకుల పూర్వ చరిత్రకు సంబంధించిన విశేషాలు కూడా వెల్లడిస్తున్నది

"ఈ శాసనం ఇప్పుడు మైసూర్ రాష్ట్రంలోని గౌరిబిదనూర్‌లో ఆచార్య జానియర్ కళాశాల అజమాయిషీ క్రింద వుంచబడింది" అని శ్రీ సుబ్బరామప్ప తెలిపారు.

దినవాక్యం

'కాలేజి టీచర్లకు కూడా పెన్షన్ పథకం వర్తింపచేయాలి'

పాఠశాలల అధ్యాపకులందరికి పెన్షన్ పథకాన్ని విస్తరింప చేయడం సంతోషదాయకం. అయితే ఈ పథకాన్ని కాలేజి టీచర్లకు కూడా వర్తింపచేయకపోవడం వివాదకరం. భేదభావంతోకూడిన చర్య.

ఈ పథకాన్ని కాలేజి టీచర్లకు కూడా వర్తింప జేసి 1970 ఏప్రిల్ ఒకటినుంచి అమలు జరపాలని విద్యాశాఖ డైరెక్టర్ సూచించి వున్నారు. అప్పటి నుంచి కాలేజి టీచర్ల పట్ల భేదభావం చూపవలదని మేము ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే వున్నాము. అయితే, మా విజ్ఞప్తి ఫలించలేదు. ఈ పథకాన్ని కాలేజీ టీచర్లకు వర్తింపజేస్తూ స్వాతంత్ర్య రజతోత్సవాల కానుకగా ఆగస్టు 15వ తేదీన ప్రకటించాలని మేము ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాము. కాని, మాకు అశాభంగమే కలిగింది.

ప్రభుత్వం ఈ విధంగా భేదభావం చూపడానికి ప్రయివేటు అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులు చేసుకున్న పాప మేమిటి? కాలేజీ అధ్యాపకులు తమ అవసాన దశలో దుర్భర దారిద్ర్యంతో నానాబాధలు పడాలని ప్రభుత్వం ఉద్దేశమా?

సమాజంలో అత్యున్నత స్థానం సంపాదించగల విద్యార్థులను తయారు చేసిన కాలేజీ అధ్యాపకులు, వృద్ధాప్యంలో తమ అవసరాలను గడుపుకొనడానికి తమ గ్రంథాలయాలను అమ్ముకుంటున్న ఉదాహరణలు ఎన్నో వున్నాయి. భావిపౌరులను తీర్చిదిద్దడంలో అమూల్య జీవిత కాలాన్ని వెచ్చించిన అధ్యాపకులు చివరదశలో పేదరికంలో, దీనంగా బ్రతుకులు గడుపుతూవుంటే ఏ సమాజం కూడా తన విజయాలను గురించి గర్వించజాలదు.

అందువల్ల పెన్షన్ పథకాన్ని ప్రయివేటు అనుబంధ కళాశాలలకు, అధ్యాపకులకు వర్తింపచేయడం ఒక మానవతావాద సమస్యగా భావించి అమలు జరపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గుంటూరు హిందూకాలేజికి చెందిన శ్రీ బి. గోవిందరావు, శ్రీ వై. ఎస్. ఆర్. చంద్రన్, ఏలూరు సి. ఆర్. ఆర్. కాలేజి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, బందరు నోబుల్ కాలేజీకి చెందిన శ్రీ ఎం. ఎస్. త్యాగరాజువంటి ప్రముఖ అధ్యాపకులను ఇటువంటి భేదభావానికి గురిచేయడం తగునేమో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ వైఖరి ఎక్కువ కాలం వుండబోదని ఆశిస్తున్నాను.

ఎం. జె. మాణిక్యరావు,
ప్రధాన కార్యదర్శి,
ఆంధ్రా అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం.

రాశిఫలం

14—9—1972 గురువారం

శ్రీ పరీధావి భాద్రపద శుద్ధ షష్ఠి గురువారం. అనూరాధ, జ్యేష్ఠా నక్షత్రాలు. చాల మంచిరోజు. అన్ని రకాల శుభ కార్యాలకు అనుకూలమయిన రోజు. వ్యాపారాలు ప్రారంభింపవచ్చు. వ్యవసాయికులు పొలాలలో మొక్కలు వేయడం. పశువులను బండ్లకు, నాగండ్లకు కట్టడం వంటి పనులు చేయవచ్చు.

మేషం: ప్రోత్సాహకరమయిన రోజు. వృత్తి, వ్యాపారాలలో అందరికి యిష్టులై, సమృద్ధిగా డబ్బు సంపాదిస్తారు. శుభ కార్యాలు జరుగుతవి. బంధువుల సహాయం వుంటుంది. కోర్టు కచేరీలలో విజయం పొందుతారు.

వృషభం: చాలామంది బంధువులు వస్తారు. వ్యవహారాలలో గౌరవం సంపాదిస్తారు. రాజకీయాలలో గెలుస్తారు. కుటుంబంలో సంతోష వాతావరణం ఏర్పడుతుంది. సగటు, అన్ని సమకూర్చుకొంటారు. విజయ దినం.

మిథునం: తొందరపాటుతో చిక్కులు తెచ్చుకోగలరు. హుషారుగా వుండండి. ఈ వారం డబ్బు సమృద్ధిగా చేతికి వస్తుంది. అయినా, డబ్బు ఇబ్బందులు వుంటవి. ఆరోగ్యం సరిగా వుండదు. వ్యవహారాలలో చిక్కులు.

కర్కాటకం: కుటుంబంలో బాగా ప్రోత్సాహకరంగా వుంటుంది. సగటు. బట్టలు, వస్త్ర, వాహనాలు సంపాదించుకొంటారు. వ్యవహారిక విషయాలలో మీమాట నెగ్గించుకొంటారు. ప్రయాణా లెక్కువ.

సింహం: కుటుంబంలో ఆందోళకరమైన వాతావరణం ఏర్పడుతుంది. బంధువులవల్ల అధికమయిన ఖర్చు లుంటవి. ఈరోజు చాలా ఖర్చు రోజు. వ్యవహారాలలో విజయవంతంగా వుంటుంది. అయినా, మీరు లాభం పొందలేరు.

కన్య: మీరు నిర్వహింపవలసిన ముఖ్యమయిన పనులకు అనేక రకాల ఆటంకాలు వస్తవి. వాహనాలు, ఇండ్లు మొదలైనవాటి మీద అవసరమైన దానికన్నా యెక్కువగా డబ్బు ఖర్చు చేస్తారు. అన్నిటి సంపాదిస్తారు.

తుల: మీ ఆస్తులు ఈ రోజు చాలా అనుకూలంగా వుంటాయి. వృత్తిలో ధనాదాయం సంతృప్తికరంగా వుంటుంది. శుభ కార్యాల ఆలోచనలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. అధికారులు సాయం చేస్తారు.

వృశ్చికం: చాలమంచి మార్పులు లెచ్చేరోజు. మిత్రుల సహాయంతో చిక్కు వ్యవహారాలను తేలికగా పరిష్కరిస్తారు. సగటు. అన్ని సంపాదించుకొనకలుగుతారు. కుటుంబంలో సంతోష కార్యాలు జరుగుతవి. ధనాదాయం తక్కువ.

ధనుస్సు: సంకల్పించిన దూరపు ప్రయాణాలు సాగుతవి. వ్యవహారాలలో సంతస ఏర్పడుతుంది. కుటుంబంలో సంతోషం తగ్గుతుంది. దుబారా ఖర్చు లెక్కువ. వస్తువులు పోయే అవకాశం వుంది. హుషార్.

మకరం: కుటుంబంలో ఈరోజు అన్నివిధాల సంతోష వాతావరణం వుంటుంది. సంతానంతో ఆనందం అనుభవిస్తారు. కోర్టు కచేరీలలో అనుకూలం తక్కువ. సగటు మొదలైన వస్తువులు కొంటారు.

కుంభం: ఆటలలో, పాటలతో కాలం ఆనందంగా గడుస్తుంది. అధికారులు వ్యవహారరంగంలో సహాయంగా వుంటారు. అయినా, వ్యవహారాలు మందుకు సాగుపు. వృత్తిలో శ్రమ అధికం. ఉద్యోగంలో వృద్ధి.

మీనం: దూరమయిన ఆస్తులను కలుసుకొంటారు. పోగొట్టుకొన్న డబ్బు. అన్ని తిరిగి మీకు చేరగల అవకాశాలు కనబడుతవి. సంతానం గురించి సంతోషంతో ధనం ఖర్చుపెడతారు. సాహసాలలో ప్రవేశించవద్దు.

—"మిహిరశ్రీ"

ఉగాండా ప్రెసిడెంట్‌తో వాల్డీమ్ ప్రతినిధి చర్చలు

ఆసియన్ల సమస్యపై కొద్దిరోజులలో నివేదిక

న్యూయార్క్, సెప్టెంబర్ 13—

ఉగాండాలోని ఆసియన్లకు చెందిన మానవతా సమస్యలపై ప్రెసిడెంట్ అమిన్‌తో ఆఫ్రికాదేశాల సమితి ఆర్థిక సంఘం కార్యదర్శి డాక్టర్ రాబర్ట్ గార్డెనర్ సంప్రతించగలరని సమితి ప్రధాన కార్యదర్శి వాల్డీమ్ నిన్న ప్రకటించారు.

తక్షణమే కంపాలా వెళ్ళవలసిందిగా డాక్టర్ గార్డెనర్‌ను ఆదేశించినట్టు తెలియజేశారు.

"ప్రెసిడెంట్ అమిన్‌కు ఆయనద్వారా పత్రమానం పంపించాను. ఈ సమస్యకు చెందిన మానవతా అంశాలతో పత్రమానం పంపించాను. డాక్టర్ గార్డెనర్ ప్రధాన కార్యస్థానమైన అడిస్ అబాబాకు ఎప్పుడు తిరిగి వస్తారో అని ఎదురు చూస్తున్నాను."

ఒకటి రెండు రోజులలో ప్రెసిడెంట్ అమిన్‌తో జరిపిన సంప్రతింపులపై నివేదికను డాక్టర్ గార్డెనర్ సమర్పించగలరని అనుకొంటున్నారు.

ఉత్తర వియత్నాంలో అమెరికన్ యుద్ధ విమానాలు బాంబులు వేయగా ఐక్యరాజ్య సమితి, అమెరికాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సంబంధాలలో ఏమైనా మెరుగుదల కానవచ్చిందా అని అడుగగా ఐక్యరాజ్య సమితికి ఆతిథ్యమిస్తున్న అమెరికాతో ఎప్పుడు సత్సంబంధాలు వుండాలనే తాను కాంక్షిస్తున్నట్టు చెప్పారు.

"అమెరికాను, ఐక్యరాజ్య సమితికి మధ్య సంబంధాలపట్ల నాకు తృప్తిగానే వుంది."

ఉత్కృష్టంగా వున్న వర్తమాన సమస్యలను ఐక్యరాజ్య సమితి పరిష్కరించలేకపోతున్నదన్న అభిప్రాయంతో డాక్టర్ వాల్డీమ్ ఏకీభవించలేదు.

ఇటీవల తాను రష్యా, చైనా, యుగోస్లావియా తదితర ఐరోపా దేశాలలో పర్యటించినప్పుడు ఆయాదేశాలకు ఐక్యరాజ్య సమితిపట్ల అనుకూల వైఖరి వున్నట్టు కనిపించిందని, ఐక్యరాజ్యసమితికాలు, ప్రధాన కార్యదర్శి చూపిస్తున్న చొరవను ఆదేశాల నాయకులు సమర్థించారని వివరించారు.

అరబ్ ఛెరరిజం అదుపుకు 10 యూరప్ దేశాల సమష్టి చర్యలు

ఫ్రాస్కాటి (ఇటలీ), సెప్టెంబర్ 13— ఇటీవల మ్యూనిక్ ఒలింపిక్స్‌వద్ద 11 మంది ఇజ్రాయిలీ క్రీడాకారుల హత్య అనంతరం పాలస్తీనా అరబ్బుల ఛెరరిజాన్ని అదుపు చేసేందుకు తీసుకోదగిన 'సమష్టి' చర్యలపై 10 యూరోపియన్ దేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి.

ఇట్టి దురాగతాలను నిరోధించడానికి సమష్టి కార్యాచరణకు దిగేందుకు సంప్రతింపులు జరుపుకుంటూ వుండాలని ఈ దేశాలు నిర్ణయించాయి.

19న ప్రధాని ఇందిర బీహార్ పర్యటన

పాట్నా, సెప్టెంబర్ 13— బీహార్‌లో దుర్భిక్షం పరిస్థితి గురించి పరిశీలించేనిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సెప్టెంబర్ 19న ఒక రోజు రాష్ట్రంలో పర్యటించనున్నారు.

మైసూర్‌పల్లిక్ పద్మప్రసంత్రి శ్రీహెచ్. ఎం. బసవప్ప సెప్టెంబర్ 12వ తేదీన మాట్లాడుతూ రాష్ట్రంలోని అనావృష్టిప్రాంతాలలో బరీ, వంటలు పూర్తిగా దెబ్బతిన్నట్టు తెలియజేశారు.

"వ్యవసాయోత్పత్తులు అధికం కావాలంటే..."

బహుళ సంఖ్యలో ప్రజలు పథకాల అమలులో చేదోడు కావాలని మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—

ప్రజలు బహుళసంఖ్యలో బృహత్ వ్యవసాయోత్పత్తి పథకాల అమలుకు నడుంకట్టనిదే, కేవలం వ్యవసాయశాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంవల్ల ప్రయోజనం వుండదని, దేశంలో ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితి, మరొకవైపున దారుణమైన వరదలు నిస్సందేహంగా నిరూపించాయని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌ఆలీఅహ్మద్ నిన్న ఇక్కడ చెప్పారు.

"వ్యవసాయోత్పత్తికి ప్రజల కార్యాచరణ" అన్న అంశంపై జాతీయ సదస్సును ప్రారంభిస్తూ శ్రీ అహ్మద్ పై విషయం చెప్పారు.

దేశవ్యాప్తంగా తలపెట్టిన ఉత్పత్తి పథకాల అమలులో అరు కోట్ల పైచిలుకు రైతు కుటుంబాలలో పెక్కు కుటుంబాలు పాల్గొన్నట్టయితే, భారత వ్యవసాయ రంగానికే కొత్తదనం చేకూరగలదని అన్నారు.

అన్నింటికి మించిన కీలకం ప్రజల కార్యాచరణ అని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తి ఇతోధికం కావాలంటే ప్రజలు బహుళ సంఖ్యలో కార్యాచరణకు దిగితేతప్ప సాధ్యం కాదని శ్రీ అహ్మద్ చెప్పారు.

"ఆకలి నుంచి ఇండియా కు స్వాతంత్ర్యం" సాధించగోరే సంస్థ ఒకటి. ప్రజాసహకారానికి సంబంధించిన కేంద్ర పరిశోధన, శిక్షణసంస్థఒకటి సయుక్తంగా అయిదురోజులపాటు కొనసాగేటట్టు ఈ సదస్సును నిర్వహించాయి.

ఉత్పత్తిలో స్థిరత్వం సాధించేందుకు రాష్ట్ర జాతీయ స్థాయిలో వ్యవసాయ పథకాలు అదుపులజరిపే ఏజెన్సీలతో సహాయ్య ఏర్పరచాలని శ్రీ అహ్మద్ సూచించారు. "రెండు అంచెల"లో నిర్మాణ వ్యవస్థను ఏర్పాటుచేయాలని, ఇది "లాభం—నష్టం లేని" సంస్థగా వుండాలని ఆయన అన్నారు.

ఈ వ్యవస్థంద సంస్థలద్వారా లాభించే వారు తమ కందే సేవలకు డబ్బు కాదే చెల్లించుకోవలసి వుంటుందని ఆయన సూచించారు.

1970—75 సంవత్సరాల మధ్య కాలంలో జరిగే పరిణామాల గురించి ఒక అవగాహనకు వచ్చి, అంచనా వేసుకొనేందుకు 1975 నాటికి రెండవ జాతీయ ఆహార విషయక మహాసభ జరపవచ్చునని సహాయ మంత్రి శ్రీ షిండే సూచించారు.

దేశవ్యాప్తంగా సి. పి. ఐ. ఆందోళన

కొచ్చిన్, సెప్టెంబర్ 13— నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కారణమైన కాంగ్

ప్రభుత్వరంగం పరిశ్రమలపై 7,000 కోట్ల పెట్టుబడి

అయిదవ ప్రణాళికలో అంచనా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13—

స్వశక్తికి అధికతర ప్రాధాన్యమిస్తూ వచ్చే అయిదవ ప్రణాళికలో ప్రణాళికా కర్తలు ప్రభుత్వరంగం పరిశ్రమలకు ఎక్కువ పెట్టుబడులు కేటాయించనున్నారు.

అయిదవ ప్రణాళికలో పరిశ్రమలపై, రు. 10,000 కోట్లు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళికా కర్తలు దీర్ఘించారు. వాటిలో 7,000 కోట్లు ప్రభుత్వ రంగంలోపైన, 3,000 కోట్లు ప్రయివేట్ రంగంపైన పెట్టుబడులు పెట్టాలని అంచనా వేశారు.

అపుడు ప్రణాళికా పెట్టుబడులలో ప్రభుత్వ రంగం పరిశ్రమల వాటా (ప్రయివేటురంగం వాటాతోపోల్చితే)60:40 నిష్పత్తి నుంచి 70:30 నిష్పత్తికి పెరగాలదని అంచనా వేస్తున్నారు.

ప్రణాళికా కర్తలు చేసిన ప్రాథమిక అంచనాల ప్రకారం ప్రభుత్వ రంగంలో పెట్టగలపనుకొంటున్న పెట్టుబడులలో హెచ్చు భాగం నాల్గవ ప్రణాళికా కాలంలో పూర్తికాకుండా మిగిలిపోయిన కురదలపరిశ్రమలకే సరిపోతుంది. 7,000 కోట్లలో సుమారు 4,000 కోట్లు వీటిపైనే ఖర్చు చేయవలసివుంటుంది.

ప్రభుత్వరంగం పెట్టుబడులలో పోల్చుకొన్నపుడు ప్రయివేట్ రంగం కాటా(ప్రణాళికా పెట్టుబడులలో) 3,000 కోట్లే అయినప్పటికీ, నాల్గవ ప్రణాళికా కాలంనాటి కన్నా మెరుగు. ఆ తరువాత ప్రణాళికలో గుప్త పరిశ్రమలపై తన్నా కొత్త పరిశ్రమలు, మధ్యమరకం పరిశ్రమలపైన కేంద్రీకరణ ఎక్కువగా వుంటుంది.

ఎగుమతులకు ప్రోత్సాహం

దిగుమతులు తగ్గించి, ఎగుమతులు పూర్తిగా పెంచేందుకు అయిదవ ప్రణాళిక కాలంలో ప్రయత్నం జరుగుతుంది. పారిశ్రామికాభివృద్ధి కృషిలో ఇది ప్రధానమైన అంశంగా వుండగలదు.

నేడు ఎక్కువ విదేశమారక ద్రవ్యం వినియోగించుకుంటున్న పారిశ్రామిక సరకుల విషయంలో దిగుమతులను అదుపుచేసి, దేశవాళీ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వడానికి ప్రయత్నిస్తాడు.

అలాగే ఉక్కు, నాన్-ఫెర్రస్ లోహాలు, పెట్రోలియం, ఎరువులు, పారిశ్రామిక యంత్రాలు, యంత్ర సామగ్రి దిగుమతి విషయంలోను.

సంప్రదాయక ఎగుమతులు కాని కాకి రాయి, ఇంజనీరింగ్ సరకులవంటి వాటి విషయంలో పెద్ద ఎత్తున ఎగుమతులను ప్రోత్సహించే ప్రయత్నం జరుగుతుంది.

నాల్గవ ప్రణాళిక మాదిరిగానే, అయిదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభదశ కొన్ని చిక్కులతోకూడినది. ఉత్పత్తిని త్వరితంగా పెంచేందుకు తగిన అదనపుశక్తి కొరవడింది. ప్రస్తుతం నిర్మాణంలోవున్న లేదా నిర్మించనున్న ప్రాజెక్టుల ఉత్పాదకశక్తి ఆధారంగా వచ్చే ప్రణాళిక తొలి దశలలో ఉత్పత్తి అభివృద్ధి సాధ్యపడగలదు.

శ్రీశైలం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అవకతవకలు

శాసనమండలిలో చర్చ వివరాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 13—(శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలను గురించి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నిన్న జరిగిన చర్చను అందినంత వరకు "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రచురించింది. మరికొన్ని వివరాలను ఈ కింద పొందుపరుస్తున్నాము. —ఎడిటర్)

శ్రీ రాఘవాచారి: వంపించేస్తున్నందుకు కొద్దిగా సంతోషిస్తున్నాం. అయితే, ఆడిట్ పార్టీ పేర్కొన్న సొమ్ము ఆయన దగ్గర నుంచి ఎప్పుడు వసూలుచేస్తారు. అధ్యక్షుడు తప్పు విడుదలగా ఇంకా ఆ పదవిలో ఎలా కొనసాగుతున్నారు? దేవస్థానం సొమ్ము బకాయివున్న అధ్యక్షుని ఏలా పదవిలో వుంచినిస్తున్నారు.

శ్రీ మూర్తిరాజు: ఆయన మీద కూడా తీసుకోవలసిన చర్య తీసుకుంటాం.

శ్రీ సూర్యప్రకాశరెడ్డి: అధ్యక్షుడు దేవస్థానానికి అయిదువేల రూపాయలు బకాయి వున్నారు. అందువల్ల పదవిలో వుండే అర్హత కోల్పోయారు. ఆయన్నెందుకు తీసేయరు ఈ కార్యనిర్వహణాధికారి. అధ్యక్షుడు కలిసి మైసూరునుంచి యాత్రికులు వస్తే వారిని తన్నివంపించారు. వాళ్ళు కేసు కూడా పెట్టారు.

శ్రీ కూర్మాచార్యులు: ఇది వరకు రెండు నివేదికలు వచ్చాయికదా! ఆ దేవస్థానం వారు గోపురాన్ని పడగొట్టేశారు. ఆ గోపురంలో రెండు విగ్రహాలుండేవి. ఆ విగ్రహాలేమయ్యాయి? ఇద్దరినీ తీసేయాలి నిండే!

శ్రీ మూర్తిరాజు: ఇదివరకు ఆ నివేదికలను అధ్యక్షులు అనుతిండలేదు.

శ్రీ సూర్యప్రకాశరెడ్డి: ఆడిట్ నివేదికలో ఏమందింది?

శ్రీ మూర్తిరాజు: దానిపై చర్య తీసుకుంటాము.

అధ్యక్షుడు దేవస్థానం కారును సొంతానికి వాడుకున్నట్లే కనబడుతుంది. దీని మీద ఆయనకు నోటీసు ఇవ్వండి. తగిన చర్య తీసుకుంటాము.

దర్యాప్తు వీలైనంత త్వరగా పూర్తి చేయండి. తగిన చర్యలు తీసుకోవాలని అధ్యక్ష స్థానంలోవున్న ఉపాధ్యక్షుడు శ్రీ ముకసీరీషా మంత్రిని ఆదేశించారు.

రెండు బస్సులు కొనడానికి డ్యాంకులో డబ్బులేదు కనుక తాకట్టుపెట్టి వాటిని కొనాలని దేవస్థానం తీర్మానించిందంటూ వాడు దేవస్థానంలో దేవిని తాకట్టు పెడతారని శ్రీ సూర్యప్రకాశరెడ్డి ప్రశ్నించారు.

వెనుకవైపు భూగర్భంలో ధనరాశులు వున్నాయని శాస్త్రం చెప్తోంది. వారు గోపురాన్ని పడగొట్టేశారంటూ, నిజంగా ధనరాశులు దొరికాయా? ఎంత దొరికింది? అని శ్రీ వై. వి. కృష్ణారావు అడిగారు.

దర్యాప్తు చేస్తున్నామని మంత్రి సమాధానమిచ్చారు.

21 వేల రూపాయల ఖరీదుచేసే కారుకు 49 వేలు మరమ్మతుల కోసం ఖర్చు పెట్టడమేమిటని ప్రశ్నించారు.

పరిశీలిస్తామని మంత్రి సమాధానం ఇవ్వగా, కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. పాండు జన్యం లేచి, "ఇంకా ఏమిటండీ పరిశీలించేది? అంబాసిడర్ కారుకు 49 వేల మరమ్మత్తా! ఆయనను డిస్మిస్ చేసి పారేయకుండా, పరిశీలించడమేమిటి"? అని వ్యాఖ్యానించారు.

పద్ధతి ప్రకారం చేయాలని మంత్రి చెప్పారు.

"కాకాని వెంకటరత్నంగారు240 మందిని ఒక్కసారి సస్పెండు చేయలేదా? మీరు అలాగే చేయండి?" అని శ్రీ సూర్యప్రకాశరెడ్డి అన్నారు.

మొత్తం దర్యాప్తు సంగతి సస్పెండ్ చేయాలని శ్రీ వి. పి. రాఘవాచారి కోరాడు.

పాత కాంగ్రెసు కొత్త అధ్యక్షుని ఎన్నిక

ఆరు నెలలపాటు వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12— పాత కాంగ్రెసు కొత్త అధ్యక్షుని ఎన్నికను ఆరు నెలల పాటు వాయిదా వేశారు.

ఈ ఎన్నికలు ఈ నెలాఖరులోగా జరగాలని ముందుగా నిర్ణయించారు. కొత్త అధ్యక్షునికి పోటీ చేసేవారినుంచి నామినేషన్లు స్వీకరించబడే గడువు ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం పోటీలో ముగిసింది.

హిందూమహాసముద్ర గర్భంలో మార్పులు

కేప్‌టౌన్, సెప్టెంబర్ 13— హిందూమహాసముద్రగర్భం ఆఫ్రికన్ తీరంవైపు ఒరిగిపోతున్నట్టుగా పరిశోధనలలో వెల్లడైనట్టు డి.పి.ఎ. వార్తాసంస్థ ప్రకటించింది.

పరిశోధనలకు "గ్లోమార్ చాలెంజర్"లో శాస్త్రవేత్తలు ప్రయోగాలు నిర్వహించినట్టు సముద్రపు లోతట్టు ప్రాంతాలలో పదిహేనుసార్లు త్రవ్వకాలు జరిపినట్టు ఈ సంస్థ తెలియజేసింది.

కొన్ని ప్రదేశాలలో ఈమార్పులు కొన్ని వందల కిలోమీటర్లవరకు కానవచ్చినట్టు శాస్త్రవేత్తలు తెలియజేశారు. సుదూరమైన మెడగాస్కర్ పరకు ఎనిమిది వారాలపాటు పర్యటన జరిపిన తర్వాత వారు మొన్ననే ఇక్కడకు తిరిగి వచ్చారు.

పెక్రటేరియట్ వద్ద టీచర్లచే ఘెరావ్

పాట్నాలో నాల్గవరోజునకూడా ఆందోళన

పాట్నా, సెప్టెంబర్ 13— తమ పొరబాటులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనాలని ప్రభుత్వేతర సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులు నేడు నాలుగవ రోజున ఇక్కడి కొత్త సెక్రటేరియట్ వద్ద ఘెరావ్ చేశారు.

శరణ్, సింగ్‌భూమ్, హజారీబాగ్ జిల్లాలకు చెందిన రెండు వేల మంది ఉపాధ్యాయులు నేటి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇది ఇలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్.జి.టి.లు వందలాదిమంది అవసరప్రాతిపదికపై వేతనాలు నిర్ణయించాలని ఒక వ్యవధి ప్రకారం ప్రమోషన్స్ వుండాలని కోరుతూ ఓల్డు సెక్రటేరియట్ వద్ద ఘెరావ్ చేశారు.

ఈ సందర్భంగా 55 మందిని అరెస్టు చేశారు.

శాసనమండలిలో సభ్యుల నిశితవిమర్శ

(1 వ పేజీ తరువాయి)

సంఘం పరిశీలనకు బిల్లువెళ్ళినపుడు ఇచ్చిన మినహాయింపులు సమంజసమనని కావలి కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు నేడు శాసనమండలిలో విమర్శించారు.

వివిధ దశలలో అనేక మినహాయింపులు ఇస్తూ పోవడంవల్ల పేదలకు రావలసిన భూమిలో లక్షల ఎకరాలు భూస్వాములకే మిగిలిపోయిందని విమర్శించారు.

కాంగ్రెసు రెండుగా విడిపోయిన 1970వ సంవత్సరంనుంచి ప్రజలలో ఆశలు కల్పిస్తూ వచ్చిన పాలకవర్గం ఈ మధ్య ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో తమ వాగ్దానాలను నీరు కార్చారని ఆయన విమర్శించారు.

"నీరు, గాలి ప్రకృతి ఇచ్చిన సంపద. అది ఎవరి సొత్తు కాదు. భూసంస్కరణల వల్ల గ్రామాని కొకరో, ఇద్దరో తప్ప నూటికి అయిదుగురుకంటె నష్టపోయేవారు లేరు. వారు ఇంతకాలం అనుభవించిందే చాలు" అని అన్నారు.

ట్రిబ్యునల్స్‌లో జడ్జీలను, మేజిస్ట్రేట్స్‌ను వుంచాలన్న జనసంఘం వాదన సమంజసమైనది కాదంటూ మిగుల భూముల పంపకం, పర్యవేక్షక బాధ్యత సంస్కరణలు కాంక్షించే చిత్తశుద్ధిగలవారికి అప్పగించాలని ఆయన కోరారు.

తమలాంటి (కమిటెడ్) వ్యక్తులకు బాధ్యత అప్పగిస్తే బాగుంటుంది. ప్రయోజనం వుంటుంది కాని, ఈ సంస్కరణలు వ్యతిరేకించే శ్రీ యజ్ఞనారాయణ లాంటి జనసంఘం నాయకులకు అప్పగించడం సమంజసంగా వుండదని శ్రీ కృష్ణారావు అన్నారు.

శ్రీ యజ్ఞనారాయణ (కత్తి సూరినట్టు చేతులు ఆడిస్తూ) మీకు అప్పగిస్తే ఇక పూచకోతే. చూశాంకదా 1948, 1949 సాయుధ పోరాటం.

జనసంఘంసభ్యులతో వాగ్వాదానికి దిగకుండా శ్రీ కృష్ణారావు తమ ప్రసంగం కొనసాగించారు.

వివిధ దశలలో ప్రభుత్వంపై భూస్వాములు వత్తిడి తెచ్చినారంటూ, ఒక దశలో ఒక శాసన సమ్మతిపై దౌర్జన్యం జరపాలని కూడా భూస్వాములకు బెదరించేవిందు బెదరించారని శ్రీ కృష్ణారావు ఆరోపణలు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కృష్ణమోహనరావు ప్రసంగిస్తూ, దేశంలో ప్రశంసనీయంగా ఎంతో కట్టుదిట్టంగా భూ సంస్కరణ శాసనాన్ని రూపొందించినందుకు ముఖ్యమంత్రిని కొనియాడారు.

రాష్ట్రాల అక్షరక్రమంలో మొదటిదైన ఆంధ్రప్రదేశ్ పేదప్రతిష్ఠలు పెంపొందించే పనిచేసిన శ్రీ పి. వి. నరసింహారావు కీర్తి చరిత్రలో చిరస్థాయిగా వుండగలదని, సవర్ణాక్షరాలతో లిఖింపబడుతుందని ఈ కృష్ణమోహన్ అన్నారు.

శ్రీ భూస్వామ్యులు: వక్రాలలో లిఖింపబడుతుంది.

శ్రీ కృష్ణమోహన్, మరి నలుపుకు కాంగ్రెసు సభ్యులు: అప్పుడు వక్రాలతోనే లిఖింపబడుతుంది మా ముఖ్యమంత్రి పేరు చరిత్రలో.

శ్రీ వి. వి. రాఘవాచారి: మొదట దాన్ని తెలుపు నలుపులో ప్రింట్ కానీయండి.

శ్రీకృష్ణమోహన్ తమ ప్రసంగం కొనసాగిస్తూ, ఇంతకుపూర్వం రూపొందించబడిన భూ సంస్కరణలవల్ల పేదలకంటె భూ స్వాములకే ఎక్కువ ప్రయోజనం జరిగిందని అన్నారు.

భూ సంస్కరణలను సమర్థవంతంగా అమలు జరిపేందుకు మిగులు భూమిని అప్పగించిన పేదలకు దర్యాప్తు చేయడానికి ప్రత్యేక విధానాన్ని అనుసరించబడ్డాడని ఐ.ఎ.ఎస్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేయాలని కూడా శ్రీ కృష్ణమోహన్ సూచించారు.

మంగళవారం చర్చ వివరాలు

పనికి మనిషికి మధ్య, వ్యక్తికి వర్గానికి మధ్య సమానత్వం వుండేవిధంగా, ఆస్తివిధానాలను అస్తులపై, స్థిర, చరాస్తులపై గరిష్ఠపరిమితి విధించాలని జనసంఘం పక్ష నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితిపై శాసనమండలిలో చర్చనుప్రారంభిస్తూ పేర్కొన్నారు.

"రాష్ట్రంలో 74 శాతం జనాభాకు వ్యవసాయాధారంపై జీవనం గడిపే రైతులు దెబ్బతినే విధంగా వ్యవసాయ కమతాలపై పరిమితి విధించడం చాలా దారుణమైన విషయం. ఈ చట్టం వర్గపైషమ్యాలను స్పృశించే విధంగా వున్నదని" ఆయన అన్నారు.

పట్టణఆస్తులు, తడితర విధాల ఆదాయం వచ్చే వనాలపై గరిష్ఠ పరిమితి విధించక, కేవలం పేదరైతులపై పరిమితి విధించడం శోచనీయమని ఆయన విమర్శించారు.

అన్నివర్గాలకు వర్తించే విధంగా పరిమితి విధించే ఆలోచనలు ప్రభుత్వానికి వున్నట్లు లేదని శ్రీ జూపూడి అన్నారు.

ఇలాంటి చట్టాలు తీసుకురావడం తొందరపాటు చర్యగా ఆయన అభివర్ణించారు.

"తరం, అకారాలే నిర్ణయాలు సక్రమంగా లేవు ఈ చట్టంవల్ల ఎంత భూమి వస్తుంది. ఎందరికి పంచగలుగుతాం? ఎంత మందికి అకరు కల్పిస్తున్నాం అన్న విషయాలు నేకరించకుండానే చట్టాలు లేవడం వల్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి కలిగిస్తున్నదని. ఇది మీరీత పరిణామాలకు దారితీస్తుందని" శ్రీ జూపూడి హెచ్చరించారు.

భూ సంస్కరణలను ఎదిరించే ప్రతి వ్యక్తిపైన ఆర్థికనేరం తెస్తానని ముఖ్యమంత్రి గతంలో చెబితిరంటారని, శ్రీజూపూడి అడిగినప్పుడు, "ప్రజలను బెదిరించి ప్రభుత్వాన్ని నడపడం"కల్ల" అని అన్నారు.

పటాలం పరిమితిలో కనీసం మూడవ భాగమైన 'స్త్రీ ధనం" కింద కేటాయించాలని అన్నారు.

ఈ బిల్లుపై రహస్య ఓటింగ్ పెట్టి కాంగ్రెసు పార్టీ సభ్యులను "అంతరాత్మ సాక్షిగా ఓటు వేయమని చెబితే, హృదయపూర్వకంగా ఎంత మంది బలపరుస్తారో తెలుస్తుందని శ్రీ జూపూడి అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ నరాయణస్వామి ప్రసంగిస్తూ, మాగాణి భూమిని 18 ఎకరాలకు పరిమితి విధించాలని అన్నారు.

కొత్తపేట ప్రాంతాన్ని ప్రత్యేకపర్గంగా విభజించాలని కోరారు. పశ్చిమ గోదావరి, కృష్ణా, ఖమ్మంజిల్లాల సరిహద్దులలోని పెట్టచూములలోకి వ్యత్యాసాలను తొలగించాలని అన్నారు.

వాతావరణం

విశాఖపట్నం, సెప్టెంబరు 13— నిన్న సాయంత్రం 5-30 గంటలకు సబలపూరికు సుమారు 60 కిలోమీటర్లు దూరంలో వున్న వాయుగుండం వాయవ్యంగా పయనిస్తూ క్రమంగా శక్తిహీనం కానున్నట్టు ఇక్కడి వాతావరణ పరిశోధన సంస్థ ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ ప్రాంతాలలో విస్తృతంగా వర్షాలు బలపడవచ్చు.

ఉపఖండంలో పరిస్థితులు

భారత మంగోలియన్ నాయకుల మధ్య చర్చలు

మాస్కో, సెప్టెంబర్ 13— భారత ఉపఖండంలో ఏర్పడిన పరిస్థితి కొనసాగడం వల్ల అంతర్జాతీయ సమస్యలపై ఉలాన్‌బాటర్‌లో భారత, మంగోలియా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు ఉలన్ బాటర్ నుంచి నిన్న రాత్రి ఇక్కడకు అందిన టెలిపోను సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

భారత విదేశవ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, మంగోలియా విదేశవ్యవహారాల మంత్రి డాక్టర్ ఎర్డెన్ మొలెగ్ నిన్న, రెండు సార్లు సమావేశమైనారు.

ద్విపక్షస్థాయి సంబంధాలు, అంతర్జాతీయ సమస్యలు, చైనాతో సంబంధాలు లాంటి సమస్యలపై ఇరువురి మధ్య చర్చలు జరిగినాయి.

ఆనంద్‌మార్గ్ హత్యకేసు

ఆనందమూర్తి కోర్టుముందు హాజరుకావాలని ఆదేశం

పాట్నా, సెప్టెంబర్ 13— ఆనంద్ మార్గ్ హత్యకేసును విచారిస్తున్న కోర్టు మార్గ్ ప్రధానాధిపతి 'ఆనందమూర్తి' ప్రభాత్ రంజన్ సర్కార్ కోర్టుముందు హాజరు కావాలని ఆదేశించింది.

బంకింపూర్ సెంట్రల్ జైలులోనే తనను విచారణజరుపాలన్న 'ఆనందమూర్తి, విజ్ఞప్తిని స్పెషల్ మేజిస్ట్రేట్ తిరస్కరించారు.

నేడు బంగ్లా ప్రధానితో శ్రీమతి ఇందిర చర్చలు

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చనీయాంశాల పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12—

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌తో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చర్చించవలసిన సమస్యలను నిర్ణయించడానికి మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉప సంఘం నేటి సాయంత్రం గంటకుపైగా ఇక్కడ సమావేశమైంది.

జపానుపంచి ఢాకా వెడుతూ శ్రీ రహమాన్ గురువారంనాడు ఇక్కడ మూడు గంటలసేపు ఆగుతారు.

పిమ్మట ఒప్పందం తరువాత ఈ ఇద్దరు నాయకులు కలుసుకోవడం ఇదే మొదటి పర్యాయం అవుతుంది.

పాకిస్తాన్ గుర్తించనందున పిల్లా సమావేశంలో బంగ్లాదేశ్ పాల్గొనలేదు.

పిల్లా సమావేశం తరువాత, ప్రత్యేకించి, పనిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇవ్వకుండా భద్రతా సంఘంలో చైనా వీటో ప్రయోగించినతరువాతజరిగిన సంఘటనలను గురించి శ్రీమతి గాంధి, శ్రీ రహమాన్ సమీక్షిస్తారని భావిస్తున్నారు. జరగబోయే సమితి సర్వ సభ్య సమావేశం దృష్టిలో పెట్టుకొని ఈ సమీక్షచేస్తారు. ఆ సమావేశంలో సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం విషయం చర్చకు రావచ్చు.

భారత ఉపఖండంలో మూడూలు పరిస్థితులు ఏర్పడకుండా సమితి సర్వసభ్య సమావేశంలో చైనా మరి ఒక ప్రయత్నం చేయవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సందర్భంలో బాడు. ఇండియా - బంగ్లాదేశ్ మధ్య సన్నిహిత సంబంధాలను విచ్ఛిన్నం చేయడానికి బంగ్లాదేశ్‌పై పత్తిడి తీసుకురావడానికి కూడా ప్రయత్నం చేయవచ్చునని వారు భావిస్తున్నారు.

అందువల్ల శ్రీమతి గాంధి శ్రీ రహమాన్‌లమధ్య జరిగే చర్చలకు రాజకీయ పరిశీలకులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

సంగీత నాటక అకాడమి సభ్యులు

నామినేషన్లపై కౌన్సిల్‌లో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 13— సంగీత నాటక అకాడమి సభ్యులుగా అర్హత కల వారినే ప్రభుత్వం నామినేట్ చేసిందని విద్యా మంత్రి శ్రీ భట్టం శ్రీ రామమూర్తి నిన్న శాసనమండలిలో వాదించారు.

అకాడమి తన ప్రతినిధులను ఆగస్టు 30న తేదీన నామినేట్ చేసిందంటూ, వీరు వివిధ సంస్థల నుంచి ఎన్నికైన వారని వారు అయిదేళ్ళపాటు సభ్యులుగా వుంటారని శ్రీ రామారావు, శ్రీ డి. సూర్యప్రకాశ రెడ్డిగారలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

సంస్థల ప్రతినిధుల ఎన్నిక చాలా కాలం క్రితమే జరిగిందని. అకాడమీనిపునర్నిర్మించడంలో జాప్యం జరిగినందువల్ల వారి పదవీ కాలం నామినేట్ సభ్యులకంటె ముందుగానే అయిపోతుందికదా! అని శ్రీ కూర్మాచార్యులు ప్రశ్నించారు.

అకాడమీ పునర్నిర్మించడం పనిచేయడం ప్రారంభించిన నాటినుంచి అయిదేళ్ళు అందరూ సభ్యులుగా కొనసాగుతారని. అందరి పదవీకాలం ఒకేసారి ముగుస్తుందని శ్రీ భట్టం తెలియజేశారు.

ఈ ప్రశ్న పంపే సంవత్సరం దాటినదంటూ సమాధానమివ్వగా ఇంతకాలం ఎందుకు పట్టిందీ అకాడమీ పునర్నిర్మాణంలో జాప్యం ఎందుకు జరిగిందీ అని శ్రీ రామారావు ప్రశ్నించారు.

తాను విద్యామంత్రినియాగానే, అకాడమిని పునర్నిర్మించడానికి చర్యలు తీసుకున్నట్టు మంత్రి తెలిపారు.

ఏ ప్రాతిపదికపై ప్రభుత్వం సభ్యులను నామినేట్ చేసిందని శ్రీ రాఘవాచారి ప్రశ్నించారు.

ప్రభుత్వం నామినేట్ చేసిన వారందరికీ అర్హత, అనుభవం, దక్షత, ప్రావీణ్యం వుంది అని శ్రీ భట్టం అన్నారు.

సభ్యుల పేర్లను అకాడమి నియమావళి ప్రతిని కూడా మంత్రి సభ్యులకు అందజేశారు.

పెట్టుబడి విలువపై ఆసిపన్ను విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు

దావా వేయాలని విజయవాడ రేట్ పేయర్ల సంఘం నిర్ణయం

విజయవాడ, సెప్టెంబర్ 13— స్థానిక రేట్ పేయర్ల సంఘం శ్రీ పి. రామయ్య అధ్యక్షతన సమావేశమై పెట్టుబడి విలువపై ఆస్తిపన్ను విధించడం చట్ట విరుద్ధమని, రాష్ట్ర ప్రభుత్వం, విజయవాడ మునిసిపాలిటీపై దావావేయాలని తీర్మానించింది. పెట్టుబడిపై ఆస్తిపన్ను విధించాలని ప్రభుత్వం కజపిన ఆర్డరులో ఉత్తర్వు జేసింది.

ఈ ఉత్తర్వు చెల్లదని గతంలో సంఘానికి చెందిన 16 మంది హైకోర్టులో దావా వేశారు. దానిపై వారికి ప్రభుత్వ ఉత్తర్వు వర్తించదని హైకోర్టు తీర్పు ఇచ్చింది. తర్వాత ప్రభుత్వం కూడా ఈ ఉత్తర్వును నిలుపు చేసింది. తర్వాత ప్రభుత్వమే తిరిగి ఈ ఉత్తర్వును అమలుజేయవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

ఈ విషయంలో పట్టణంలోని రేట్ పేయర్లతో సంతకాలు సేకరించి అధికారులకు విజ్ఞప్తులు ఇవ్వాలని సంఘం నిర్ణయించింది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— నాల్గవ ప్రణాళిక చివరకు సుమారు 16 వేలమంది వ్యవసాయ పట్టభద్రులు, పోస్టుగ్రాడ్యుయేట్లు నిరుద్యోగులౌతారని వ్యవసాయ పరిశోధన మండలి సంస్థ జరిపిన కొత్త పరిశీలనలుబట్టి తెలుస్తున్నది.

బూకమతాలబిల్లుఅమలుకు ప్రభుత్వానికి పూర్తి మద్దతు

పంచాయతీరాజ్ సంస్థల నిర్వాహకులకు రాష్ట్రమండలి అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 13—

భూ కమతాల పరిమితి శాసనాన్ని అమలుపరచడంలో ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా మద్దతు నివ్వాలని పంచాయతీ రాజ్ రాష్ట్ర మండలి అధ్యక్షులు శ్రీ ఎస్. యతిరాజారావు, పంచాయతీ రాజ్ సంస్థల నిర్వాహకులకు నేడు విజ్ఞప్తి చేశారు.

తీవ్ర దుర్భిక్షం దృష్ట్యా బిల్లును అమలు పరచడం కొంతకాలం వాయిదా వేయాలని వరంగల్లు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జనార్దన్‌రెడ్డి పంపిన చేసిన వాదన అక్కరకు సలహాలని శ్రీ, యతిరాజారావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అటువంటి అభిప్రాయాలను పంచాయతీరాజ్ సంస్థలు ఇష్టంతోగాని, అయిష్టంతోగాని అంగీకారం ఇస్తారాని ఆయన అన్నారు.

తాము కొన్ని జిల్లాలలో పర్యటించి దుర్భిక్ష పరిస్థితులను పరిశీలించామని ఆయన అన్నారు. దుర్భిక్ష పరిస్థితి తీవ్రంగానే వున్నదని, యిట్టి ప్రాతిపదికపై అవసరమయిన చర్యలు తీసుకోవాలనడంలో ఎట్టి సందేహం లేదని ఆయన అన్నారు.

దుర్భిక్ష పరిస్థితిపై పంచాయితీరాజ్ సంస్థల నిర్వాహకుల ఆత్రతను ఆయన అభినందిస్తూ, ఈ కారణంచేత బిల్లును అమలుజరపక, వాయిదా వేయవలసిన అవసరమేమీ కన్పించడంలేదని చెప్పారు.

దుర్భిక్ష నివారణ చర్యలు, భూ సంస్కరణల అమలు ఒకేసారి చేపట్టలేమన్నవాదన సరైనదం కాదని ఆయన అన్నారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను అమలు పరచడంలో, గ్రామీణ ప్రాంతాల ప్రజలిచేతులుగా పంచాయతీరాజ్ సంస్థలు ఎక్కువ బాధ్యత తీసుకోవాలని శ్రీ రావు సూచించారు. అందువల్ల రెవిన్యూ శాఖకు పనిభారం తగ్గుతుందని, కమతాల బిల్లును అమలుపరచడంలో కృషిని కేంద్రీకరించడానికి వీలుంటుందని ఆయన అన్నారు. బిల్లు అమలుపరచే కార్యక్రమానికి తగిన వివరణ చర్యలంత ప్రాముఖ్యత, అవసరం వున్నదని ఆయన అన్నారు.

ప్రధాని బసవద్ద 25 మంది సోషలిస్టు కార్యకర్తల అరెస్టు

హరిజన యువతి మృతిపై విచారణకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13— కడపటి అయిదు రోజులుగా జరుగుతున్న ప్రదర్శనల సందర్భంగా రాజధానిలో అరెస్టు చేసిన సోషలిస్టు కార్యకర్తలందరిని వీడుదల చేయాలని కోరేందుకు ప్రధాని ఇందిరా గాంధి బసను చేపడుతున్న 25 మంది సోషలిస్టువార్టీ కార్యకర్తలను పోలీసులు ఈ ఉదయం అరెస్టుచేశారు.

17 ఏండ్ల హరిజన యువతి ఆత్మహత్య గురించి న్యాయ విచారణ జరపవలసిందిగా కొనుతూ ఢిల్లీలో దౌర్జన్య ప్రదర్శనలో పాల్గొన్న అయిదు రోజులుగా ప్రదర్శనలు జరుగుతున్నాయి.

ప్రధాని బసచుట్టూ నిషేధాజ్ఞలు విధించారు. ఆజ్ఞలు ఉల్లంఘించినవారిని అరెస్టులు చేస్తున్నారు.

కౌన్సిల్ చలోక్తులు

హైదరాబాదు, సెప్టెంబరు 13— శాసన మండలిలో నేడు జరగవల్సిన కొన్ని చలోక్తులు

శ్రీ ఎల్. ఎస్. రాజు: దున్నేవాడిది చూడు అంటే ఎద్దులు, గున్నపోతులా?

శ్రీ ఎల్. ఎస్. రాజు: శ్రీ వై. వి. కృష్ణారావుగారి పేరు సంఘం రైతులందరికీ టాలీలుగా మార్చే సంఘం.

ముఖ్యమంత్రి: శ్రీ ఎల్. ఎస్. రాజు ప్రసంగం "మంత్రంలేని దానం మూటి దారా" అన్నట్టు వుంది.

న్యాయవాది ఆదర్శం

హైదరాబాద్, సెప్టెంబర్ 13— రాష్ట్రంలో దుర్భిక్షం కొనసాగుతున్నప్పటికీ ధనవంతులు తమ వెలవారి భర్తలకు అయిన ఖర్చు పేపరు పేరుతో ఇవ్వడం ఇవ్వ వలసినదిగా అని కోరడానికి విచ్చలవిడినట్టు న్యాయవాది శ్రీ కె. శేషాచారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇదు ఒక పూట భోజనం. రాజీలు మానివేశాని, అలా బాడుకుపోకుండా కక్షిదారులు అవసరమైన పత్రాలను ఇచ్చారని ఆయన చెప్పారు.

పేపర్ల పరిశీలన

పేపర్ల పరిశీలన

హైదరాబాదు, సెప్టెంబరు 13— ఈనాడు పండితులలో నేడు వచ్చిన కొన్ని కథలు

శ్రీ ఎల్. ఎస్. రాజు: దున్నేవాడిది చూడు అంటే ఎద్దులు, గున్నపోతులా?

శ్రీ ఎల్. ఎస్. రాజు: శ్రీ వై. వి. కృష్ణారావుగారి పేరు సంఘం రైతులందరికీ టాలీలుగా మార్చే సంఘం.

ముఖ్యమంత్రి: శ

12,907 గ్రామాలకు మంచినీటి సౌకర్యం

కేంద్రంచే రాష్ట్రాలకు 20 కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12—

కొద్దిపాటి దూరంలో మంచినీటి వసరులుగాని, సమాజంలోని దళితవర్గాలకు మంచినీటి సప్లయికి తగిన ఏర్పాట్లుగాని లేని 12,907 గ్రామాలను, గ్రామీణ మంచినీటి కార్యక్రమం అమలుకు కేంద్ర పథకం క్రింద ఎన్నికచేశారు.

ఇందుకు 1972-73 సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు కేటాయించారు.

నేడు విడుదలచేసిన అధికార పత్రికా ప్రకటనమేరకు, సుమారు 37.66 కోట్లరూపాయలు వ్యయంఅయ్యే ప్రాజెక్టులకుగాను మొదటి వాయిదాక్రింద ఆరోగ్య మంత్రిత్వ శాఖ 4.12 కోట్ల రూపాయలు రాష్ట్రాలకు విడుదల చేసినట్టు తెలుస్తున్నది.

ఈ పథకాన్ని కేంద్రం చేపట్టింది. ఈ పథకం క్రింద లక్ష్యోద్దేశాన్ని మాటికి నూరు శాతం రాష్ట్రాలకు కేంద్రంసహాయం చేస్తుంది. రాష్ట్ర ప్రణాళికలో ఇంతకు ముందు కేటాయించిన మొత్తాలకు అదనంగా ఈ ఆర్థిక సహాయం కేంద్రం చేస్తుంది.

ఇండో-జపాన్ ఆర్థిక సంబంధాలు

వచ్చే నెలలో టోక్యోలో శ్రీ చవాన్ చర్చలు జరపగలరట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12—వచ్చేనెల ఆరంభంలో జపాన్ నాయకులతో ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ రెండు దేశాల మధ్య ఆర్థిక మంత్రి సంబంధాల గురించి, కొత్త పద్ధతిలో సాంకేతిక సహకారాన్ని గురించి చర్చలు జరుపుతారు.

ఢిల్లీలోని జపాన్ విలేకరుల బృందంతో శ్రీ చవాన్ మాట్లాడుతూ జపాన్ సాంకేతిక సహకారం ఉక్కు, ఎరువులు, నౌక నిర్మాణం, పెట్రో-కెమికల్స్‌లో ఇండియాకు తోడ్పడగలదని అన్నారు. ఇండియా ఆంతేయ విధానం పరిధిలో ఈ రంగాలలో సహకారాన్ని కోరగలమనికూడా ఆయన చెప్పారు.

శ్రీ చవాన్ అక్టోబర్ రెండవ తేదీన టోక్యో వెళతారు. ఆయన అక్కడ అయిదు రోజులపాటు వుంటారు.

ఉయ్యూరు చెరకు ఉత్పత్తిదార్ల సంఘంవారు ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుకు రక్షణనిధికింద మూడు లక్షల రూపాయల చెక్కును సమర్పిస్తున్నప్పటి దృశ్యం

పార్టీ ఫిరాయింపుల నిరోధానికి బిల్లు

రాజ్యాంగం సవరణ రూపంలో పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రతిపాదించవచ్చునట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12—

కడచిన పార్లమెంటు సమావేశంలో పార్టీల మార్పిడిని నిరోధించడానికి ఉద్దేశించిన బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించక పోవడానికి కారణం, ఆ బిల్లు స్వరూప స్వభావాల విషయంలో పునరాలోచించడమేనని తెలుస్తున్నది.

పార్లమెంటు లేదా లెజిస్లేచర్ సభ్యుడు పార్టీ మార్చినప్పుడు, అతడు తన సభ్యత్వాన్ని కోల్పోయే విధంగా బిల్లును ప్రతిపాదించగలమని లోగడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లోకసభలో హామీ నిచ్చారు. ఇందుకుగాను ప్రకాప్రాతినిధ్యం చట్టాన్ని సవరించడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే, ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత రాజ్యాంగం సవరణ అభిలషణీయమన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చింది.

బిల్లు ఏ రూపంలో వుండాలన్న సమస్యపై తుది నిర్ణయానికి రావడానికి తగు వ్యవధి లేనందువల్లనే కడచిన పార్లమెంటు సమావేశాలలో ప్రభుత్వం బిల్లును ప్రతిపాదించలేదని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సముచితమైన బిల్లును రూపొందించవలసిందిగా కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖను ప్రభుత్వం కోరింది.

ప్రకాప్రాతినిధ్యం చట్టానికి సవరణ రూపంలోగాని, లేదా రాజ్యాంగ సవరణ రూపంలోగాని ఈ బిల్లును వచ్చే శీతాకాల సమావేశంలో ప్రతిపాదించడం శ్రేయస్కరమని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

పార్లమెంటు ఉభయసభల అధికారాలకు, హక్కులకు సంబంధించి 105 వ ఆర్టికల్‌ను, రాష్ట్ర శాసనసభలకు సంబంధించి 194 వ ఆర్టికల్‌ను మార్చవలసి వున్నందువల్ల రాజ్యాంగానికే సవరణ ప్రతిపాదించవచ్చునని తెలుస్తున్నది.

విజయవాడ సభలో పోలీసుల జోక్యం

కౌన్సిల్‌లో కాంగ్రెస్, జనసంఘ్ సభ్యులమధ్య ఘర్షణ

హైదరాబాద్, సెప్టెంబర్ 12— కడచిన అదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు హాజరైన విజయవాడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పోలీసులు "జోక్యం" చేసుకున్నారన్న ఆరోపణపై నేడు శాసనమండలిలో కాంగ్రెస్, జనసంఘ్ సభ్యులమధ్య వాదోపవాదాలు జరిగాయి.

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని, పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావుకో సహా కాంగ్రెస్ సభ్యులు, సభలో సమస్యను లేవనెత్తడంపట్ల విరసన తెలిపారు.

సమావేశం కాంగ్రెస్ కార్యకర్తలదిగా కాగా, జనరల్‌టు ఎమి సంబంధం అని వీరు ప్రశ్నించారు.

సమస్యను శ్రీ పి.రామారావులేవనెత్తారు. ఒక రాజకీయ పార్టీ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యంచేసుకునే హక్కు పోలీసులకు వున్నదా? అని శ్రీ రామారావు ప్రశ్నించారు

ఆ విమర్శ కాంగ్రెస్, జనసంఘ్ సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగినది. ఒకరికొకరు అరుచుకోవడంతో వారు ఏమి చెబుతున్నదీ సరిగా వినిపించలేదు

హోం మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు లేచి, తనకు ఈ విషయమే ఎట్టి సమాచారమూ లేదని అన్నారు.

తగిన రక్షణ ఏర్పాట్లకోసం సహజంగా పోలీసులు ముఖ్యమంత్రి ఎక్కడికి వెడితే అక్కడికి వెడతారని ఆయన అన్నారు.

ఒకవేళ ఎవరైనా బయటికిత్తులు, గూండాలు సమావేశాన్ని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తే, శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు జోక్యం కల్పించుకుంటూ వుంటారని అన్నారు.

చింతలపూడి సమీప గ్రామంలో స్త్రీ హత్య

హంతకుని అరెస్టు

చింతలపూడి, సెప్టెంబర్ 12— ఇక్కడకు సమీపంలోని తీగలపంచల నరసాపురంలో గత రాత్రి ఒకదుండగుడు శ్రీమతి రాచువమ్మ అనే స్త్రీని హత్యచేసి, పరి ఇద్దరిని గాయపరచి, శ్రీ సూర్యనారాయణ అనే ధనికుని దోచుకున్నాడు. అయితే గ్రామస్తులు అతనిని పట్టుకుని పోలీసులకు అప్పగించడం జరిగింది.

చౌకధరల వస్త్రాల డిపోలు

హైదరాబాద్ వర్తక సంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 13— వస్త్రాల ధరలు పెరుగుదలను, వస్త్రవాణిజ్యంలో అక్రమ పద్ధతులను అరికట్టడానికి దేశవ్యాప్తంగా చౌక పరిశ్రమ చౌకధరల రిటైల్ షాపులను ఏర్పాటు చేస్తుందని విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చేసిన ప్రకటనపట్ల హైదరాబాద్ వస్త్ర వ్యాపారుల సంఘం తన నిరసన తెలియజేసింది.

ఆ చౌక డిపోలను వస్త్ర వ్యాపార సంఘాలకు అప్పగించాలని ఆ సంఘం సూచించింది.

సంఘ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి పై సూచనచేస్తూ ఒక విజ్ఞప్తి పంపించారు.

పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి చైనా పర్యటన

మ్యూనిక్, సెప్టెంబర్ 12— చైనాతో సాధారణ దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనేందుకు వచ్చే నెల ప్రథమార్థంలో పీకింగ్ సందర్శించాలని పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి వాల్టర్ స్కీల్ ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రత్తి దిగుమతులు

వచ్చే సంవత్సరంనుంచి పూర్తిగా వాణిజ్య సంస్థచే నిర్వహణ

తండీపుర్, సెప్టెంబరు 12 — ప్రత్తి దిగుమతిని పూర్తిగా వచ్చే సంవత్సరంనుంచి ప్రత్తి వాణిజ్య సంస్థ నిర్వహిస్తుంది.

ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. రందుర్రామ్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ పై విషయం తెలియజేశారు. ఈ సంవత్సరం తమ సంస్థద్వారా ప్రత్తి దిగుమతి 85 శాతానికి పెరుగుతుందని ఆయన చెప్పారు. గత సంవత్సరం ప్రత్తి దిగుమతిలో 45 శాతం ఆ సంస్థ నిర్వహించింది.

ప్రతి సంవత్సరం భారత దేశం సుమారు 350 కోట్ల రూపాయల విలువగల ప్రత్తి దిగుమతి చేసుకొంటుంది.

ఏంజెలా డేవిస్‌కు తూర్పుజర్మనీ అవార్డు

బెర్లిన్, సెప్టెంబర్ 12—ప్రముఖ అమెరికన్ పౌరహక్కుల ఉద్యమం నాయకురాలు ఏంజెలా డేవిస్‌కు, తూర్పు జర్మనీ ప్రభుత్వం బంగారు పతకాన్ని ప్రదానం చేసింది.

ప్రధాని శ్రీ ఉల్బ్రిక్ట్ అవార్డును ప్రదానం చేస్తూ, పెట్టుబడిదారి వర్ణ విరుద్ధమైన యుద్ధవిధానాలకు వ్యతిరేకంగా అమె జరుపుతున్న పోరాటానికి తమ ప్రజలు కూడా చేయూత ఇవ్వగలరని అన్నారు.

మద్యనిషేధం సడలించడంపట్ల ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12— మద్యపానాన్ని ప్రోత్సహించవద్దని, మద్య నిషేధాన్ని సడలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెసు కార్యవర్గం నేడు సూచించింది.

ప్రధాని శ్రీమతి గాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలికి లేఖ వ్రాస్తూ, పెద్దరాష్ట్రాలలో మద్య నిషేధ విధానంపట్ల ఆందోళనను వ్యక్తపరిచారు.

బోనస్ సమస్యపై నిర్ణయాలు

బోనస్ రివ్యూ కమిటీ చేసిన సిఫారసులపై త్వరగా నిర్ణయం గైకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని వర్కింగ్ కమిటీ కోరింది

పెద్ద సంఖ్యలో చౌకదుకాణాలు తెరవడానికి ఏర్పాట్లను రూపొందించే నిమిత్తం సత్వర చర్యలుగైకొనడానికి త్వరలో ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

నెహ్రూ తాలిమీద ఆధారపడినవారు, ముఖ్యంగా కార్మికవర్గం ఎదుర్కొంటున్న చిక్కులను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మాట్లాడినట్టు తెలుస్తున్నది.

నిత్యజీవితావసర వస్తువుల ధరల పెరుగుదలను గురించి, ఆర్థిక పరిస్థితిని గురించి చర్చించడానికి అపే త్వరలో ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేయవచ్చునని తెలుస్తున్నది.

విద్యావంతులలో నిరుద్యోగ సమస్య

ఇవాళ సమావేశంలో విద్యావంతులలో నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య గురించి ప్రధాని ప్రస్తావించి, ఆ సమస్యను సత్వరమే పరిష్కరించవలసిన ఆవశ్యకతను నొక్కిచెప్పినట్టు తెలుస్తున్నది.

ఒరిస్సా తుపానులో ఎనిమిది మంది మృతి

భువనేశ్వర్, సెప్టెంబర్ 12— కడచిన శని, ఆదివారాలలో ఒరిస్సాలోని కోస్తా జిల్లాలలో కురిసిన భారీవర్షాలు, తుపాను మూలంగా తొమ్మిదిమంది మరణించారని ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పతి నేడు శాసనసభలో చెప్పారు.

కటక్ జిల్లా జంబు సమీపంలో జరిగిన బోటు ప్రమాదంలో ఎనిమిదిమంది, పూరీ పట్టణంలో ఇల్లు కూలిపోగా ఒకరు మరణించారని ఆమె తెలియజేశారు.

ప్రత్యేక పరిస్థితులు ఎర్పడిన పరిస్థితిపై ఆమె ప్రకటనచేస్తూ పై విషయాలు తెలిపారు.

తర్వాత మంత్రిమండలి, సభ్యులు తుపాను ప్రాంతాలను సందర్శించడానికి వీలుగా సభ ఈ నెల 25 వ తేదీ వరకు వాయిదా పడింది.

సభ వాయిదా పడడానికి ముందు రాష్ట్రంలో పరిస్థితిపై అన్ని పక్షాల సభ్యులు ఆందోళన వ్యక్తపరచారు.

ముఖ్యమంత్రి హోమి

ప్రభుత్వం ప్రజలకు అండగా నిలబడి అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి తువాను ప్రాంతాల ప్రజలకు హామీ ఇచ్చారు.

భారీ నష్టాలు

తుపాను గాలులమూలంగా నాలుగు కోస్తా జిల్లాలలో పైర్లు, ఆస్తులు, పెలికమ్యూనికేషన్స్‌కు తీవ్రంగా అంతరాయం కలిగినట్లు అధికార వార్తలు తెలుపుతున్నాయి. హౌరా - మద్రాసు, హైదరాబాద్ రైళ్ళు రాకపోకలకు మూడవ రోజు కూడా అంతరాయం కలిగింది. టెలికమ్యూనికేషన్లు దెబ్బతినడంవల్ల నష్టాల అంచనాలు సరిగా తెలియరావడంలేదు

లేబర్‌ఫోరం ఏర్పాటు

రాష్ట్ర లేబర్ కమిషనర్ అధ్యక్షుడుగా

హైదరాబాద్, సెప్టెంబరు 13— కార్మికులు, యజమానులు మధ్య సత్సంబంధాలను ప్రోత్సహించేందుకు లేబర్ కమిషనర్ అధ్యక్షుడుగా "లేబర్‌ఫోరమ్" అనే పేరుతో ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేశారు.

పారిశ్రామిక వాటికలకు సందర్శనలు ఏర్పాటు చేయడం, చర్చలు, సదస్సులు నిర్వహించడం మొదలైన కార్యక్రమాలను ఈ ఫోరం నిర్వహిస్తుంది.

వినుకొండ మహిళా మండలి

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వినుకొండ, సెప్టెంబరు 13— ఇటీవల గుంటూరుజిల్లా వినుకొండ విదేశత మహిళా మండలి వారి మహాసభ జరిగినది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీమతి టి. లక్ష్మీదేవమ్మ. ఉపాధ్యక్షులు: శ్రీమతి రావూరి నరోజని. కార్యదర్శి: శ్రీమతి డి. సుభద్రమ్మ. సహాయ కార్యదర్శి: శ్రీమతి వి. ఉమారాధాకృష్ణ. కోశాధికారి. శ్రీమతి జె. మల్లికార్జునరావు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రిగా శ్రీమతి భువనం జయప్రద వినుకొండ నివేదిత మహిళాసుండలివారి కిట్టు. యంత్రాలు దరి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామాలలో కార్మికులకు నివేశన స్థలాల మంజూరు

కేంద్ర గృహనిర్మాణశాఖ బృహత్తర పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12—

ప్రతి సమాజాభివృద్ధి బ్లాకులోను కనీసం ఒక గ్రామంలో భూమిలేని కార్మికులకు ఇళ్ళ స్థలాలను ఏర్పాటుచేసే బృహత్తర ప్రణాళికను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో చేపడతాయి.

ఈ గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కార్యక్రమాలను స్వాతంత్ర్య రజతోత్సవ సంవత్సరంలోనే ప్రారంభించేందుకు కేంద్ర గృహ నిర్మాణ శాఖ ఒక్కొక్క గ్రామాన్ని ఎన్నుకోవాలని నిశ్చయించింది. ఈ గ్రామాలకు "జయంతి" అని నామకరణం చేస్తారు.

ఎన్నికచేసిన అట్టి గ్రామాలలో ఇళ్ళ స్థలాలు ఏర్పాటుచేయడానికి తక్షణం కార్యక్రమం రూపొందించవలసిందిగా కేంద్ర గృహ నిర్మాణ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఏడికాలను రూపొందించి, మంజూరుకు పంపించవలసిందిగా ఆ శాఖ రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాలకు పంపిన ఒక సర్క్యులర్‌లో కోరింది.

ఈ కార్యక్రమాలు వచ్చే ఏడాది ఆగస్టు 14 వ తేదీ నాటికి పూర్తిచేస్తాడు. దీని కోసం తమ అధికారులచే యంత్రాంగాన్ని పటిష్ఠం చేయవలసిందిగా రాష్ట్రాలను కోరడం జరిగింది.

ఈ ఎదకంలో ఎన్నికచేసిన జయంతి గ్రామాలలో ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహ సౌకర్యాలను కూడా కల్పిస్తారు.

ఆర్థిక గృహ నిర్మాణ సంస్థ రాష్ట్రాలకు ఇళ్ళ ప్లానులను పంపించింది. గృహనిర్మాణానికి అయ్యే వ్యయం అంచనాలను ఈ సంస్థ తయారుచేసింది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రాలు ఈ ప్లానులను సవరించుకోవచ్చు.

ఇళ్ళ స్థలాలు కేటాయించడంతోపాటు, రోడ్లు, డ్రయినేజీవంటి సౌకర్యాల నిమిత్తం కొంత డబ్బు అవసరం వుంటుంది. దీనికోసం ప్లాటుకు రు. 150 లు చొప్పున కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

ఈ ఇళ్ళను ఇటుకలు, దేశవాళీ కప్పుతో నిర్మిస్తే యూ 1440 లు అవుతుంది. అందే సామగ్రికి రు. 860 లు, నిర్మాణానికి రు. 580 లు, కార్మిక ఇటుకలతో నిర్మిస్తే రు. 1590 లు అవుతుంది.

"చేనేత కార్మికులతో ప్లానింగ్ కమిషన్ చర్చలు జరపాలి"

ప్రధానికి రాష్ట్ర సంఘం నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 12— అయిదవ పంచవర్ష ప్రణాళికలో తొలి పరిక్రమ విధానాన్ని రూపొందించడానికి ముందే ప్రణాళికా సంఘం, రాష్ట్ర ప్రభుత్వాలు, చేనేత కార్మిక సంస్థల ప్రతినిధులతో చర్చలు జరపాలని, రాష్ట్ర చేనేత కార్మికుల సంఘం ఇటీవల ఢిల్లీలో ప్రధానికి ఇచ్చిన విజ్ఞప్తి పత్రంలో కోరింది.

చేనేత, మరమగ్గాలను కలిపి, వారి సమస్యలను అంచనా వేయడానికి టెక్స్‌టైల్ కమిషనర్ అధ్యక్షతన ఉమ్మడి యంత్రాంగాన్ని నియమించడంపట్ల సంఘం నాయకులు శ్రీ ఎగిడి కోటయ్య, శ్రీ బి. వీరభద్రరావు, విజ్ఞప్తి పత్రంలో తమ అసంతృప్తిని వ్యక్తపరిచారు.

మరమగ్గాలను అన్ని విషయాలలోను మిల్లులతో సమానంగా పరిగణించాలని సంఘం కోరింది.

పసలపూడి గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

తే. 8-9-1972

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా పసలపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఈ దిగువ సుమారించిన పనులు చేయించుటకు సీలువేయబడిన టెండర్లు ఈ పంచాయతీ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి తే. 11-9-1972 తేదీ మంగళవారము మధ్యాహ్నం 1-00 గం. పసలపూడి పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసు వారిచేగాని, వారి అనుమతిపొందిన మరి ఒకరిచేగాని వారి ఆఫీసులో అందుకొనబడి అదే రోజు సా. 1-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఎస్టిమేటు మొత్తముపై నూటికి రు 25-00 లు ధరావత్తు దెల్లింపవలయును. సకాలములో రాని టెండర్లు, ధరావత్తు లేని టెండర్లు నిరాకరింపబడును. మిగతా వివరములు ఆఫీసు పని చేయు వేళలో తెలిసికొనవచ్చును.

క్రమ నెంబరు	పని పేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు
1.	దూడేపులవారి పెట్రిమగోడ కట్టుట	4,980-00	250-00
2.	చేవాంగులవారి వీధి చెట్లు నేయుట	1,470-00	75-00
3.	కొప్పాలవారి తాతయ్యగారి ఇంటివద్దనుండి శ్రీరి చంద్రారెడ్డిగారి ఇంటివరకు రోడ్డు వేయుట	1,030-00	50-00

(సం) యస్. యస్. ప్రకాశరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ వుహరించబడిన మార్గములలో చిట్ల సేకరిణ కేంద్రముల నుండి పాలను రవాణా చేయుటకు సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ నెం॥	మార్గము	రాను పోను దూరము ఒక ట్రిప్పుకు (సుమారు) కి. మీటర్లు	ట్రిప్పులు
1.	విస్సాకోడేరు-భీమవరం	87	2
2.	దువ్వ-ప్రత్తిపాడు-భీమవోలు	110	2

షరా: ధరావతు సొమ్ము చిట్టపు టెండరులు అంగీకరింపబడవు. మరియు దానిని గురించిన సవరింపులు చేయబడవు.

టెండరు ఫారములు, షెడ్యూలు, ప్లాంటు మేనేజరు, సంయుక్త పాల సరఫరా పథకము, విజయవాడలో ఆఫీసులో రు. 5.15 (అక్షరాల అయిదురూపాయలు పదిహేను పైసలు మాత్రము) చెల్లించి పొందవలయును.

టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. మరియు దానికొరకు చెల్లింపబడిన సొమ్ము యిట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు ఫారముతోపాటు (1) రూ 1,000/- అక్షరాల వెయ్యిరూపాయలు మాత్రము ప్రధాన్యత్వ జనానాలో రెవిన్యూ డిపాజిట్టు క్రింద జమచేసిన చలాను. (2) సాల్వెన్సీ సర్టిఫికేటు (3) ఇన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికెటును జత పరచవలెను.

టెండరులను ఎట్టి కారణములు తెలుపకయే రద్దు చేయుటకు గాని, అమ్ము గడువును, అందుకొను గడువును, తెరచుటకు నిర్ణయించిన గడువులను గాని, మరల చేరునందు ప్రకటింపకయే పొడిగించుటకు ప్లాంటు మేనేజరు సర్వ హక్కులు కలిగియున్నారు.

1) టెండరు ఫారములు అమ్ము గడువు తేది: 25-9-72 నా॥ 4 గం॥లవరకు.
2) పూరించిన టెండరు అందుకొను గడువు తేదీ: 26-9-72 సా॥ 3-30 గం॥ల వరకు.
3) టెండరు తెరచుటకు గడువు తేది: 26-9-72 నా॥ 4-30 గం॥లకు

కె. రామకృష్ణారావు,
ప్లాంటు మేనేజరు.

"నా మొత్తం 18 ట్రక్కులకీ హైవే 105నే ఎందువల్ల వాడుచున్నానంటే వాటి కేసింగ్ గట్టితనం వల్ల ఎక్కువ సార్లు రిట్రెడింగ్ చెయ్యవచ్చును... ...మరియు వాడుకలో సక్రమంగా పని చేస్తున్నవి కనుక."

ఫకీర్ ఖాన్
దక్కన్ లారీ సర్వీస్ హైద్రాబాద్

వేలాది ట్రక్కు యజమానులవలె అతను ఎల్లప్పుడూ హైవే 105 నే కోరెడరు. రెండు మంచి కారణముల మూలాన.
అధికమైన ట్రెడ్ లైఫ్
ఎందువల్లంటే సక్రమమైన, వెడల్పైన. ట్రెడ్, రబ్బర్ కాంపౌండ్‌తో వెడల్పైన సెంటర్ రిబ్‌తో తయారు కాబడినది.
అధికమైన రిట్రెడ్స్—
ఫ్యాక్టరీడ్ కేసింగ్ నిర్మాణం వల్ల. మీరు ఇంకొక టైరు కొనేటప్పుడు హైవే 105 టైరునే కోరండి.— హెచ్చు మైలేజీకి. చాలాసార్లు రిట్రెడ్ చేయించుటకు



డన్‌లప్ హైవే 105
అతనధిక మైలేజి యిచ్చును

DGC-335 TEL

విశ్రాంతి పొందండి! చార్మినార్ త్రాగండి.
అచ్చమైన మేలిరకం పొగాకుల పరిమళము కమ్మదనం అనుభవించండి.
చార్మినార్ సిగరెట్టు రుచియే ఇండియాలో అది విశేషంగా అమ్ముటకు కారణం.
వజీర్ సుల్తాన్ తయారీ!
CMVS-69-203 TEL

నైజీరియాలో భారత విజ్ఞాన శాస్త్రవేత్తలు

విజయవాడ, సెప్టెంబర్ 13— ఆఫ్రికా దేశంలో ఏనుగులు, పాములు, తక్కినవన్య మృగాలు తగ్గి, దేశం అభివృద్ధి చెందుతున్న దని, అక్కడ నట్టణాలు పరిశుభ్రంగావుంటా యని నైజీరియాలో సైంటిస్టుగాపనిచేస్తున్న డాక్టర్ యం. కృష్ణారావు తెలియచేశారు.

విదేశాలలో వున్న ఇండియన్ సైంటిస్టులు స్వదేశాభిమానం కలవారేనని అయినా తగిన వేతనాలు ఇస్తే స్వదేశానికి తిరిగి రాగలరని అన్నారు.

సమావేశం ఇన్ఫర్మేషన్ పోరం అధ్యర్యాన సమాచార శాఖ కార్యాలయంలో శ్రీ ఆకురాతి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ కె. రామారావు స్వాగతం చెప్పారు. శ్రీ సి.హెచ్. వి. పెరుమాళ్ళు వందన సమర్పణ చేశారు.

ప్రకాశంజిల్లాలో దుర్భిక్ష నివారణకు 17.9 లక్షలు

ఒంగోలులో మంచినీటి వసతి హెచ్చింపుకు రెండు లక్షల మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఒంగోలు, సెప్టెంబరు 13—

దుర్భిక్ష నివారణ పథకం కింద ప్రకాశం జిల్లాలో రోడ్లు, చెరువులు, బావులకోసం 17 లక్షల తొమ్మిది వేల రూపాయలను మంజూరు చేశారు.

రెండు రోజులపాటు చెయిర్మన్ శ్రీ డి. వి. రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ యు. కె. రే జిల్లాలోని ఖరీఫ్ పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వం తీసుకొన్న నివారణ చర్యలను వివరించారు.

ఖరీఫ్ పథకం కింద పశుగ్రాసం కొనుగోలుకు, కరవు భత్యానికి నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేసి, బత్వాడా నిమిత్తం తహశీల్దార్లకు పంపారు. పశుగ్రాసానికి 100, కరవు భత్యానికి 50 రూపాయలు ఇస్తారు.

మంచినీటి సరఫరాకు, కార్మికుల ఉపాధి కల్పనకు ప్రాముఖ్యం ఇచ్చారు.

ఒంగోలు పట్టణంలో త్రాగు నీటి వసతి హెచ్చించడానికి మునిసిపాలిటీకి రెండు లక్షలను మంజూరుచేశారు.

గ్రామ స్థాయిలో కరణం, సర్పంచ్, ఇద్దర్ను గ్రామ పెద్దలతో ఆహార కమిటీల ఏర్పాటుకు ఆ దేశాలు జారీ చేశారు.

ఇప్పటికి 1085 గ్రామాలలో ఆహార ధాన్యాల డిపోలను తెరిచారు.

పౌరసరఫరాల డైరెక్టరును, ఇమనివారణ కమిషన్ వారిని ఈ జిల్లాకు ఇతోధికంగా ఆహారధాన్యాలను సరఫరా చేయవలసినదిగా కోరారు.

అప్పులు, ఆహార ధాన్యాలు సక్రమంగా పంపిణీ జరిగేందుకు తగు చర్యలను తీసుకున్నారు.

కంకరరోడ్ల కన్నా మట్టిరోడ్ల నిర్మాణానికే హెచ్చు మొత్తాలను ఖర్చుపెట్టి వ్యవసాయ కూలీలకు, కార్మికులకు ఉపాధిని కల్పించవలెనని నిర్ణయించారు.

మార్కాపురం మునిసిపాలిటీకి 28 వేల రూపాయలను మంచినీటి వసతి హెచ్చింపుకోసం కేటాయించారు.

దుర్భిక్ష నివారణ పథకం కిందే డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరుకు రు.15 వేలు, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు రు. 14 వేలను కేటాయించారు.

దుర్భిక్ష నివారణ పథకంకింద ప్రకాశం జిల్లాలోని పంచాయతీ సమితులకు కలెక్టరు ఈ కింది విధంగా మంజూరు చేశారు:

సమితి	రోడ్ల నిర్మాణానికి	మంచినీటి బావులకు
మార్కాపురం	44,200	42,980
ఎర్రదొణ్ణె	96,200	41,000
గిద్దలూరు	70,600	28,200
బేస్తవారిపేట	58,100	49,000
కొండపి	56,000	1,12000
ఉలవపాడు	58,280	12,500
కనిగిరి	56,580	27,210
వెలిగండ్ల	45,000	15,800
పొదిలి	49,500	16,960
తర్లుపాడు	44,000	21,400
తాళ్ళూరు	49,700	18,750
ఒంగోలు	58,806	24,000
మద్దిపాడు	38,700	10,300
కొరిశపాడు	35,200	11,500
సంతమాగులూరు	49,000	14,000
వేటపాలెం	36,828	14,000
పరుచూరు	34,800	14,000

సవరణ

ఈ నెల 11 వ తేదీ "ఆంధ్రజ్యోతి" అరవ పేజీలో కాకినాడ ఉపాధ్యాయుల వారోత్సవాలకు సంబంధించిన వార్తలో సభను ప్రారంభించినవారు జిల్లా కలెక్టరు శ్రీ సయ్యద్ హైదర్‌రజా అని. అధ్యక్షత వహించిన వారు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ పి.వి. నరసింహారావు అని గమనింపవలసిందిగా పాఠకులకు మనవి.

కృష్ణాజిల్లాలో అబ్కారీ పాటలు

ప్రభుత్వానికి 37 లక్షల రూపాయల ఆదాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 13— కృష్ణా జిల్లాలో 1972-73 సంవత్సరానికి కల్లు, సారాయి దుకాణాల లైసెన్సుల కోసం నిర్వహించిన వేలం పాటలో ప్రభుత్వానికి రు. 37,66,513-56లు ఆదాయం లభించింది.

గత ఏడాది రు. 28,75,677.84 ల ఆదాయం వచ్చింది. గత ఏడాదికన్న ఈ సంవత్సరం రు. 8,90,835-72లు అంటే 31 శాతం అదనపు ఆదాయం లభించిందన్న మాట. ఈ వేలం పాట ఈనెల 5నుంచి11 వరకు ఇక్కడ జరిగాయి.

వేలం పాటలకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎస్. బిల్‌గ్రామీ హాజరయ్యారు.

72 కల్లు దుకాణాలకుగాను 72 కు వేలం పాట జరిగింది. వీటిపై వార్షిక అద్దె రూ. 6,04,448-20 లు. గత సంవత్సరం ఈ దుకాణాలపై రూ. 4,69,454-04 లు అదాయం లభించింది. అంటే రూ. 2,29,994 లు ఆదాయం పెరిగింది.

జిల్లాలో ప్రస్తుతమంగా 37 కల్లు దుకాణాలను కల్లుగీత సహకార సంఘాలకు కేటాయించడం జరిగింది. ఇంకా 494 సారాయి దుకాణాలకు వేలం జరగవలసి వుంది.

ఈ వేలం పాటలను కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనకు డి.ఆర్.ఒ. శ్రీ ఎస్. నారాయణన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. వెంకటరామిరెడ్డి సహాయపడ్డారు.

ఎరువుల దుకాణాలపై రెవిన్యూ అధికారుల దాడులు

అమ్మకాలలో అక్రమ పద్ధతులపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ఆర్. డి. ఒ. శ్రీ ఆర్. కోదండరామిరెడ్డి, డి. ఎస్. పి. శ్రీ జి. పుల్లారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ బి. నరసారెడ్డిలు నేడు స్థానికంగా వున్న 21 ఎరువుల దుకాణాలపై అకస్మిక దాడులు జరిపారు.

కొన్ని దుకాణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఇంతవరకు తూర్పు కృష్ణా రైతులకు ఈసీజన్‌లో నాలుగు వేల టన్నుల ఎరువులు పంచిపెట్టామని, గత ఏడాది 2,800 టన్నులు మాత్రమే పంచామని శ్రీ నరసారెడ్డి తెలిపారు. ఈ ఏడాది ప్రైవేట్ డీలర్లకు 20 వేల టన్నుల ఎరువులు సరఫరా చేయక పోవడమే కొరతకు కారణమని ఆయన అన్నారు.

కంచికచర్ల సమితి ఉపాధ్యాయుల సంఘం

కంచికచర్ల, సెప్టెంబరు 13— కృష్ణాజిల్లా కంచికచర్ల సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు)కు ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ పి. పల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు: సూర్యదేవర తోషి, శ్రీ జి. రాజారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ అద్దంకి రాఘవరావు, కార్యదర్శులు: శ్రీ పి. డి. ప్రభాకరరావు, శ్రీ ఎ. జార్జి.

చెరువులకు సాగర్ నీటి మళ్ళింపు పథకం

మూడు కోట్ల ఖర్చుతో అమలుకు నందిగామ ప్రాంతం రైతుల అభ్యర్థన

విజయవాడ, సెప్టెంబరు 13—

నాగార్జునసాగర్ జలాలను మూడు కోట్ల వ్యయంతో స్థానిక చెరువులకు మళ్ళించి, సాగుకు అవకాశం కల్పించే పథకం చేపట్టాలని నందిగామ ప్రాంతం రైతులు మంత్రిణి శ్రీమతి జయప్రద, ఆచార్య రంగాలకు విజ్ఞప్తి చేశారు.

ఆచార్య రంగా నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలోను, మధిర తాలూకాలోను దుర్భిక్ష పరిస్థితులను పరిశీలించే నిమిత్తం పర్యటన జరిపారు.

కొన్ని ప్రాంతాలలో రాష్ట్ర మంత్రిణి శ్రీమతి జయప్రద, ఆచార్య రంగా పర్యటన జరిపారు.

వీరివెంట శాసనసభ్యులు శ్రీ పసంత నాగేశ్వరరావు, కంచికచర్ల సమితి అధ్యక్షులు శ్రీ చింతా వెంకటేశ్వరరావు, నందిగామ సమితి అధ్యక్షులు శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు, చిల్లకల్లు సమితి అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణమూర్తి, శాసన సభ్యులు శ్రీ ఎడ్లపాటి వెంకటరావు, శ్రీ బి.నాగేశ్వరరావు, శ్రీ కె. వెంకటేశ్వర్లు ప్రభృతులు అనుసరించారు.

ఆచార్య రంగా, మంత్రిణి కంచికచర్ల, జగన్నాథపురం, జిజ్ఞువరం, అల్లూరు, పెద్దాపురం, మధిర గ్రామాలలో దుర్భిక్షానికి గురైన రైతులను, కూలీలను కలుసుకుని, వారి బాధలను గురించి విన్నారు.

ప్రతి చోట ప్రజల విషాద గాథలను విన్నారు. ఉపాధిసౌకర్యాలు లేవని, వచ్చే నాలుగునెలల కాలం అంధకారంగా కనిపిస్తున్నదని ప్రజలు చెప్పారు.

ఒక గ్రామంలో పెసరపంటను కాపాడుకొంటున్న రైతులకు, దానికోసం ప్రదక్షిణిస్తున్న ప్రక్క గ్రామం కూలీలకు జరిగిన కొట్లాటలో దెబ్బతిన్న ఇరువురిని నాయకులు పరామర్శించారు.

సహనంతో వుండాలని ప్రజలకుమంత్రిణి ఇతర నాయకులు సూచించారు.

మూడు కోట్ల వ్యయంతో సాగర్ జలాలను స్థానిక చెరువులకు మళ్ళించే పథకం చేపట్టాలని శ్రీ పసంత నాగేశ్వరరావు మంత్రిణికి ఆచార్య రంగకు విజ్ఞప్తిచేశారు.

ఈ పథకానికి కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు పూర్తి హామీ నిచ్చారని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఒక కోటి, దీర్ఘకాలిక ఋణంగా ఒక కోటి అందజేస్తే ఈ ప్రాంతం ప్రజలు ఈ పథకాన్ని అమలుజరుపుకొనగలరని వివరించారు.

సుగాలి ప్రజల గ్రామం రంగాపురంలో విద్యుత్ సప్లయికి మంత్రిణి హామీనిచ్చారు.

చోక దుకాణాలు తెరవాలని విద్యార్థులు వట్టవగా సప్లయిచేయాలని. కరవు నివారణ పనులు చేపట్టాలని ప్రతి చోట ప్రజలు విజ్ఞప్తులు చేశారు.

ముక్త్యాల రాజా అపిరక కృషివర్ల లభించిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీరు అయన తాలూకాకే అందని పరిస్థితి పట్ల ఆచార్య రంగా దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు.

ఆచార్య రంగా ముస్పాళ్ళ, నందిగామ, ముక్త్యాల, జగ్గయ్యపేట, గుండ్రాయి గ్రామాలలో పర్యటించారు.

పెక్కు గ్రామాలలో రైతులకు తమను తాము పోషించుకొనడమే కష్టంగా వున్నదిః పశువుల ప్రాణం కాపాడడం అసాధ్యంగా వున్నది.

ప్రతిగ్రామంలోను ఆకలి. నిరుద్యోగం, పేదరికం సాంఘిక అసమానత తాండవిస్తున్నది.

గ్రామీణప్రాంతంలో దుర్భర దారిద్ర్యం, విషాదం మాత్రమే గోచరిస్తున్నది.

ఆహార ధాన్యాల రేషన్ సకాలంలో, సరసమైన పద్ధతిలో లభించే నిమిత్తం పంచాయత్ నాయకులతో సహకరించాలని ఆచార్య రంగా రైతులకు, కూలీలకు విజ్ఞప్తి చేశారు.

సాగర్ ఆయకట్టు సాగు

సగానికిపైగా జరగలేదని కనుపర్రులో గుంటూరుజిల్లా కలెకరు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిలకలూరిపేట, సెప్టెంబరు 13— ప్రభుత్వ యంత్రాంగం ఎంత కృషిచేసినప్పటికి నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఇప్పటికీ సూటికి 60 వంతులకుపైగా నాట్లు వేయడం సాధ్యపడలేదని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి మొన్న వివరించారు. కొల్లాం చివరి ప్రాంతాల రైతుల పరిస్థితి మరీ అస్తవ్యస్తంగావున్నదని, ఆ ప్రాంతాలకు నీరు అందచేయడానికి సకల చర్యలు గైకొన్నామని జిల్లా కలెక్టరు తెలియచేశారు.

తుప్పగుంజి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరు విషయం తాను ఏరిశీలించగలనని జిల్లా కలెక్టరు హామీ ఇచ్చారు.

నాదెండ్ల ఎంపాయతీ సమితికి చెందిన కనుపర్రు గ్రామ గిరిజన కాలనీకి జిల్లా కలెక్టరు ప్రారంభోత్సవం చేశారు.

రు. 75 వేల ఖర్చుతో నిర్మించిన 50 ఇండ్ల ఈ కాలనీకి 50 వేల రూపాయల వరకు ప్రభుత్వం వెచ్చించినది.

కనుపర్రు కాలనీలోని ఇండ్ల సమూనా ప్రత్యేకంగా వున్నదని. ఈ సమూనాను జిల్లాలో నిర్మించనున్న ఇతర కాలనీలలో చేపట్టతగునని కలెక్టరు అభిప్రాయాన్ని చెబుతున్నారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ నాతాని రాజు పయ్య సభకు అధ్యక్షత వహించారు.

నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ నాగభూషణరావు, బాపట్ల డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ వి. వీరయ్య సదస్సులో ఉపన్యసించారు. సర్పంచ్ శ్రీ నాతాని సత్యనారాయణ వందన సమర్పణం చేశారు.

కనుపర్రు-నరసరావుపేట లింక్ రోడ్డులో గలరుప్పగంజివాగుమీద రు.30 వేలఖర్చుతో నిర్మించిన "రోడ్డు డామ్"కు శ్రీ జయభారత రెడ్డి తొలుత ప్రారంభోత్సవం చేశారు.

మంచినీటి పథకాలు

నాదెండ్ల సమితికి చెందిన ఈపూరివారిపాలెం, గోరంట్లవారిపాలెం రక్షిత మంచినీటి సరఫరా పథకాలకు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

రు. 69 వేల ఖర్చుతో నిర్మించబడిన ఈ పథకాలకు గ్రామస్థులు సగం ఖర్చు భరించారు.

ప్రకాశవాణి

శుక్రవారం, సెప్టెంబర్ 15

విజయవాడ

ఉ॥ 6.40 సూక్తి ముక్తావళి, 7.25 నిర్మలాదేవి, సిద్ధేశ్వరీదేవి, 8.20 కుటుంబ నియంత్రణా కార్యక్రమం. మ॥ 11.45 ఉత్తర ప్రాథమిక పాఠశాలలకు రచన: ఎం. వి. బి. శాస్త్రి. 1.30 తరువేజీమంజరి ప్రమదావనం, సీరియల్ నాటిక. సా॥ 5.30 ఎస్. సూర్యనారాయణమూర్తి, కొల్లి నెట్. 6.55 నేద్య సమాచారం. 7.00 రసమాధురి. 8.00 నడుస్తున్న చరిత్ర. 9.30 సంక్షిప్త శబ్ద చిత్రం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.15 గాంధీమార్గం. 7.45 రంగనాయకీరాజ గోపాలన్ కె.ఎస్. సుబ్రహ్మణ్యం: వీణాయుగళం. 8.25 బి. ఆర్. సి. అయ్యంగార్. సా॥ 5.55 సుజనసాహితి. 6.30 గ్రామసీమలు. 6.55 నేద్య సమాచారం. 7.45 గీతమాలిక. 9.10 వాద్య సంగీతం.

హైదరాబాద్—బి

ఉ॥ 6.40 ఈశ్వరలల్లా తేరేనాం. 7.05 కర్నాటక సంగీతం. 7.20 సప్పులు-పుప్పులు. 8.10 కర్నాటక సంగీతం. సా॥ 2.30 బహినోన్ కేలియే. సా॥ 5.30 సుగమసంగీత్. 7.05 లలిత సంగీతం. 7.20 కథాగీతిక 8.05 మరాఠీ కార్యక్రమం. 9.30 శాస్త్రీయ సంగీత్.

మద్రాస్—ఎ

ఉ॥ 6.35 గాంధీ అంజలి. 7.25 మెల్లిశై: పి. ఆర్. కృష్ణవేణి. 7.45 వి. ఆర్. కృష్ణన్: గాత్రం. చిత్తూరు గోపాలకృష్ణన్: వయొలిన్. సా॥ 12.04 జయలక్ష్మి రామస్వామి. 12.50 మెల్లిశై: కకుంతలా శేషాద్రి. 2.30 జయలక్ష్మి రామస్వామి. సా॥ 8.04 నాటిక (తమిళం). 9.30 కృష్ణలీలై కథాకాలక్షేపం.

మద్రాస్—బి

ఉ॥ 7.45 సంగీత మంజరి పి. బి. శ్రీనివాస్. సా॥ 12.40 నాద్యసంగీతం. సా॥ 6.30 పద్యపఠనం. 8.15 శక్తిబెర్ లజీవిక ఎమ్. సత్యనారాయణ్. 10.00 వెస్ట్రన్ మ్యూజిక్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor: Narla Venkateswara Rao

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

కృష్ణ మహిమము జయప్రద నిర్మాత
8 కడప పండంటి కాపురం
జి. హనుమంతరావు
కృష్ణ జయప్రద శోభన్‌బాబు

ముఖ్య కేంద్రములలో తప్పక చూడండి
15-9-72 నుండి
జెమిని సమర్పించు
మనుషులు మారాలి

శ్రీ సారథీ స్టూడియోస్ వారి
అత్తియులు
నాగేశ్వరరావు, వాణిశ్రీ

84 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు-దానవుడు
శోభన్‌బాబు, శారద

గజేంద్ర ఆర్టు పిక్చర్స్‌వారి
కలవారి కుటుంబం
రామకృష్ణ, గుమ్మడి,
చంద్రమోహన్, రాజశ్రీ.

విజయవాడ—శ్రీ మారుతీలో
రాజమండ్రి — మినర్వాలో
పెత్తందార్లు
రామారావు, సావిత్రి

రాజకుమారిలో 92వ రోజు
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
దత్తపుత్రుడు
నాగేశ్వరరావు, వాణిశ్రీ
నిర్మాత: టి. కృష్ణమూర్తి.
దర్శకుడు: టి. ఎల్. బాబు.

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్
విత దంపతులు
నిర్మాత-దర్శకుడు: కె. హేమాంబరధరరావు



వర్గీకృత ప్రకటన

ప్రకటన

17-9-72 ఆదివారం కొప్పూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో స్థానిక సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థి సమావేశం జరుగును. కావున పూర్వవిద్యార్థులెల్లరు పాల్గొన కోరుచున్నాము — ఆం. గీ. వి. పీఠ గణపతి నవరాత్రోత్సవ నిర్వాహక విద్యార్థి సంఘం కొప్పూరు. కార్యదర్శి.

పబ్లిక్ నోటీసు

(మా క్లయింట్లున్నూ ఆంధ్రజ్యోతి ప్రొప్రయిటర్లు మెస్సర్స్ ఆంధ్రా ప్రింటర్స్ లిమిటెడ్, విజయవాడ తరఫున ఇచ్చు పబ్లిక్ నోటీసు)

ఒంగోలు వాస్తవ్యులు, (ఫీమదాజులవారి వీధి) శ్రీమతి ఓ. పరస్వతి, శ్రీ ఓ. శ్రీరామమూర్తి, మా క్లయింటుకు రు.5,535-74లు బాకీపడి ఎన్ని పర్యాయములు కోరిననూ సరిక్కరించి యుంతలేదు. ఇపుడు వారు స్థిరాస్తిని అన్యాక్రాంతము చేయవలెనని ప్రయత్నించుచున్నట్లుగా మా క్లయింటుకు తెలియవచ్చినది. మా క్లయింటు బాకీ తీర్మానించకుండా అన్యాక్రాంతము చేసేయిదల మా క్లయింటు కొనుగోలుదార్లతో సహా అందరికై చట్టసమ్మతమైన చర్యలు తీసుకొందుకు గాపున కొనుగోలుదార్లకు హెచ్చరిక.

(సం) శిరిపురపు సత్యనారాయణ,
విజయవాడ. అడ్వొకేటు.
తి 12-9-72.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు మరియు భవనముల శాఖ
కడప సర్కిల్, కడప

చిట్ టెండరు నోటీసు
5/D4/72-73 తేదీ15-7-72

సవరణ తేదీ 1-9-72

ఈ క్రింద కనవరిచిన రంగ్రాట్టు పనులకు గాను నీటువేసిన టెండర్లు తీసుకొనుటకు నిర్ణయించిన తేదీ 7-9-72 నుండి 5-10-72 కు పొడిగించబడినది.

టెండరు ఫారములు కొరకు బలాన్తో కూడిన దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ కూడా 26-9-72 కు పొడిగించబడినది. టెండరు ఫారములను 28-9-72 నుండి 3-10-72 తేదీ వరకు యివ్వబడును.

మిగిలిన షరతులన్నియు యతావిధిగా యుండును.

1. బెనారస్‌కేప్ కామరిన్ రోడ్డులో పురివేరు నదిపై 317వ కి॥మీ॥ (మై 67/4)లో వంతెన నిర్మించుటకు. (కర్నూలు-అనంతపురం మధ్య)

1. టెండరు షెడ్యూలు ఖరీదు: రు. 103-00 నేల్పుటాక్సుతో సహా
2. ధరావత్తు సొమ్ము రు. 25,000/-

సం॥.....
శ్రీ శ్రీనివాసమొదలి,
సూపరింటెండింగు ఇంజనీరు. పి.డబ్ల్యు.డి.
రహదార్లు మరియు భవనముల శాఖ,
కడప సర్కిల్, కడప.

రైతులకు సంపాదకీయం

సరియైన పాళ్ళలో గనక రసాయనిక ఎరువు వేస్తే బంగారు పంట పండుతుంది



నాణ్యమైనదీ, ఎక్కువ పరిమాణంలోనూ, ఫ్లూక్యూరేడ్ వర్జీనియా పొగాకు పంట పండించాలంటే, అది చాలా వరకు రసాయనిక ఎరువులను సరియైన పాళ్ళలో, సరియైన పద్ధతిలో వేయటం పైన ఆధారపడి ఉంటుంది.

పొగ మొక్క పెరుగుదలలో 50 శాతం దాకా మొక్క నాటిన తర్వాత 5, 6 వారాల నుంచి, 9, 10 వారాల లోపుగా జరుగుతుంది. అంత త్వరగా పెరుగుదల ఉండే ఆ తరుణంలోనే మొక్క పెరుగుదలకు కావలసిన పదార్థాలు, సరియైన రసాయనిక ఎరువుల రూపంలో కావాలి. పెరుగుదల కోసం నత్రజని, వేళ్ళని వృద్ధి పరచి పంట పరువుకు రావటానికి ఫాస్ఫేట్లు (భాస్వరం) అవసరం. పొటాసియమ్, (పొటాషు) పొగాకు యొక్క నాణ్యతని మెరుగు పరచటమూ, బెట్ట కాలములో పంటకు తోడ్పడటమే కాకుండా, యింకా యితర పీడలను తట్టుకునేటట్లు చేస్తుంది. మరియు ఇంకా ముఖ్యమేమంటే, రసాయనిక ఎరువులు ఏ పద్ధతిలో, ఎంతెంత పాళ్ళలో వెయ్యాలి అన్న విషయం. తక్కువ మోతాదు, తప్పు పాళ్ళు కలిగిన రసాయనిక ఎరువులు మీ పొగాకు నాణ్యత, దిగుబడి రెండింటినీ తగ్గించును.

మీ చేనులోని మట్టిని పరీక్ష చేయించండి. మీ పొగ చేనుకు కావలసిన నత్రజని, భాస్వరం, పొటాసియమ్ (పొటాషు) యొక్క సరియైన పాళ్ళని నిర్ణయించటం కోసం, మీ చేనులోని మట్టిని పరీక్ష చేయించండి. దీనికి మీరు చేయవలసినదల్లా, మీ చేనులోని మట్టి నమూనాను పరీక్ష నిమిత్తం సెంట్రల్ టొబాకో రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, రాజమండ్రి వారికి పంపించటమే.

మీరు గనక మీ చేనులోని మట్టిని పరీక్ష చేయించక పోయినట్లయితే, ఈ క్రింద చెప్పబడిన పాళ్ళలో రసాయనిక ఎరువును వాడాలి.

కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో చాలా భాగం 4:12:8 గ్రేడు మిశ్రమాన్ని ప్రతి హెక్టారుకూ 500 కిలోగ్రాముల చొప్పున వేసినట్లయితే చాలు. తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం జిల్లాలలో అయితే 6:12:8 గ్రేడు మిశ్రమాన్ని ప్రతి హెక్టరుకూ 500 కిలోగ్రాముల చొప్పున వెయ్యాలి.

ఎరువు: రసాయనిక ఎరువు తోబాటు, హెక్టరుకు 5 టన్నుల చొప్పున ఎరువును (పెంటను) వాడాలి.

ఉపయోగించవలసిన సరియైన పద్ధతి: రసాయనిక ఎరువు చాలా ఖరీదైనది కావటం వలన, దీనిని సరియైన పద్ధతిలో వాడటం అవసరం. మొక్క నాటటానికి రెండు వారాలకి పూర్వం ఎరువును మొక్క పాతు వరుసల్లో 10-12 సెంటీమీటర్ల లోతైన నాగటి చాళ్ళలో వెయ్యండి. రసాయనిక ఎరువును పొలములో ఎప్పుడూ వెదజల్లకండి. నల్ల రేగడి భూముల్లో, ఎరువును, మొక్క నాటటానికి 4 వారాల ముందు కూడా వెయ్యవచ్చును. మొక్కలను ఎరువు వేసిన పక్కగా వరుసలో నాటాలి. ఎరువు వేసిన తర్వాత వర్షం కురవకపోతే, పొగనారుకు రసాయనిక ఎరువు వలన కలగగల హాని నుంచి అరికట్టటం కోసం, మొక్క నాటేటప్పుడు, సరిపోయేటంతగా మొక్కకు నీరు పోయవలెను.

హెచ్చరిక! క్లోరైడ్ పాళ్ళుగల రసాయనిక ఎరువును వాడకండి. ఎందువల్లనంటే, క్లోరైడ్ మీ పొగ చేను పంట నాణ్యతను చెడగొట్టును. మీరే గనక రసాయనిక ఎరువును పాళ్ళలో కలుపుతున్నా, లేక మీరు కలిపిన రసాయనిక ఎరువు మిశ్రమాన్ని కొంటున్నా, దానిలో అమోనియమ్ క్లోరైడ్ గాని లేక మ్యూరేట్ ఆఫ్ పొటాష్ గాని లేకుండా చూడండి. బజారులో లభ్యం అయ్యే యన్.పి.కె. కాంప్లెక్స్ రసాయనిక ఎరువు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌తో తయారు చేయబడినది. దీనిని పొగాకు పైన ఎప్పుడూ ఉపయోగించకండి.

వచ్చేసారి పొగాకు పండించే రైతుల కోసం, నీరు పెట్టటం పైన సలహాలు ఇస్తాము.

ఐ ఎల్ టి డి

ఐ ఎల్ టి డి పొగాకు శాస్త్రీయ వ్యవసాయిక పద్ధతులకు మూలాధారము.

పొగాకు పండించే రైతుల సదుపాయం కోసం
ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ వారిచే ప్రచురింపబడినది.

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్

"హాకీజట్టు వైఫల్యం క్షమార్హం కాదు" — భలీంద్రసింగ్ వ్యాఖ్య

"హాకీలో తప్ప ఇతర పోటీలలో పతకం వస్తుందని ఇండియా ఆశించలేదు. అయితే హాకీలో స్వర్ణపతకం తిరిగి సంపాదించలేకపోవడం క్షమించరాని విషయం" అని రాజా భలీంద్రసింగ్ అన్నారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13— ఒలింపిక్ పోటీలలో పాల్గొని భారతీయ జట్టుస్వదేశం తిరిగివచ్చిన తరువాత పాలం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ జట్టు ప్రధానాధికారి ఈ మాటలు చెప్పారు.

కాంస్య పతకం మాత్రమే పొందిన హాకీ జట్టుహాజరా నేడు తిరిగివచ్చింది.

జట్టుతో పాటు పోటీల పరిశీలకునిగా వెళ్ళిన కేంద్ర హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎస్. మీర్ధా కూడా వచ్చారు.

నేను స్వదేశం తిరిగి వచ్చిన వారిలో వస్తాదులు అథ్లెట్లు, బాక్సర్లు ప్రభృతులున్నారు.

క్రీడలు ప్రారంభమైన రోజు విద్యాసాలలో అనుమతిలేనివారు పాల్గొనడానికి సంబంధించి తాను నేడు ప్రకటన చేస్తానని శ్రీ భలీంద్రసింగ్ చెప్పారు.

పరిశీలకునిగా వెళ్ళిన పాటియాలా క్రీడాసంస్థ డైరెక్టరు శ్రీ ఆర్. ఎల్. అనంత్ అనుమతిలేనివారు విద్యాసాలలో పాల్గొనడానికి సంబంధించి చెప్పవలసిన వారు ప్రధానాధికారి అని అన్నారు. తన నివేదికను విద్యాశాఖకు పంపుతానని ఆయన చెప్పి ఉండాలి.

'మనకు వున్న 11 మంది ఉత్తమ ప్లేయర్స్ పోటీలో పాల్గొన్నారు. అయితే అదృష్టం మనలను మోసంచేసింది' అని హాకీ జట్టు కోచ్ శ్రీ కె.డి. సింగ్‌బాబు అన్నారు.

ఇండియా పాకిస్తాన్ మధ్య ఫైనల్స్ మ్యాచ్ గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు:

"నా 30 ఏళ్ళ అనుభవంలో ఇంత ఏకపక్షంగా జరిగిన మ్యాచ్ నేను చూడలేదు. మొదటినుంచి చివరివరకు మనజట్టే ఆధిక్యం వహించింది. అయితే విజయం మనకు లభించలేదు."

మ్యాచ్‌వివరాలను పెల్లడించిన కంప్యూటర్ లెక్కప్రకారం ఇండియాకు 18 అవకాశాలు రాగా, పాకిస్తాన్‌కు అయిదు అవకాశాలు మాత్రమే లభించాయని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌పై ఒకసారి గోల్ చేసినట్టయితే తరువాత అయిదు. అరు గోల్స్ చేసి వుండేవారము అని కెప్టెన్ హర్నిక్‌సింగ్ అన్నారు.

తాను ఆడిన జట్లు అన్నిటిలోకి ఇప్పటి పాకిస్తాన్ జట్టు మిక్కిలి బలహీనమైనదని ప్రముఖ ప్లేయర్ శ్రీ హర్బిందర్‌సింగ్ అన్నారు.

పాకిస్తాన్‌పై ఇండియా జట్టు ఓటమి వల్ల అశాభంగం పొందిన కొందరు పాలం విమానాశ్రయంవద్ద చేరి హాకీజట్టును గేలి చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

జట్టుకు స్వాగతం చెప్పిన వారిలో పశ్చిమ జర్మనీ ఎంబసీ ప్రతినిధి కూడా వున్నారు.

కర్నూలులో రంజీట్రోఫీ మ్యాచ్

గుంటూరు, సెప్టెంబరు 13— ఏలూరులో జరగవలసివున్న ఆంధ్ర-కేరళ రంజీ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ కర్నూలులో జరుగుతుంది.

రాయలసీమ ప్రాంతంనుంచి విజ్ఞప్తులను పురస్కరించుకొని ఈ మార్పు చేసినట్టు ఆంధ్ర క్రికెట్ సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ సి. ఎస్. వెంకటేశ్వరరావు ప్రకటించారు.

రంజీ XI జట్టు విజయం

శతజయంతి ఫెస్టివల్ క్రికెట్ మ్యాచ్‌లో

జామనగర్, సెప్టెంబర్ 13— రంజిత్ సింహాజీ శతజయంతి సందర్భంగా జరిగిన ఫెస్టివల్ క్రికెట్ మ్యాచ్‌లో రంజీ-XI జట్టు 11 పరుగుల తేడాతో విజయం పొందింది.

రంజీ జట్టు విజయానికి ప్రధాన కారకులు దురాని, జయసింహా.

దురాని తన జట్టు ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసి, బోర్డు ప్రెసిడెంట్ జట్టులోని అరు వికెట్లు 55 పరుగులకే తీసుకున్నాడు.

జయసింహా 83 పరుగులకు నాలుగు వికెట్లు తీసుకున్నాడు.

మద్రాసు నగరంలోని ఒక మురికివాడలో సెప్టెంబరు 12 వ తేదీన జరిగిన పెద్ద అగ్నిప్రమాదంలో ఆరేళ్ళ బాలుడు మంటలలో కాలిపోయి దుర్మరణం చెందాడు.

ఆడ పోలీసు పదవులకు స్త్రీకారులు పోటీ

కోటికోట్, సెప్టెంబర్ 13— ఆడ పోలీసు పదవులలో ఖాళీ అయిన పదిస్థానాలకు నిన్న మలప్పురం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసు ముందు దాదాపు వెయ్యి మంది యువతులు బారులుతీరి పోటీపడుతున్నారు. వారిలో అందరు పద్దెనిమిది నుంచి 28 సంవత్సరాలలోపు వయస్సు గలవారే.

కొందరు ప్రీ-డిగ్రీ, టైప్ రైటింగ్, షార్టుహాండ్ ప్రాథమ్య భాషా పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు. మరికొందరు ప్రతిభావంతులైన క్రీడాకారిణులు, నర్తకులు, గాయనీమణులు.

ఈ పదవి పొందడానికి పేదవ తరగతిలో ఉత్తీర్ణులైవుంటే చాలు.

ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఇంటర్వ్యూలు జరిపి ఒక గిరిజన యువతితో సహా 254 మంది అభ్యర్థినులను ఎన్నుకొన్నారు. వారినుంచి పోలీసు శాఖవారు రేపు తమకు కావలసిన వదిమంది దిని ఎన్నుకొంటారు.

శ్రీ పద్మాలయ్ సాహిత్యపదావళి (రిజిస్టర్డు) స్పెషల్
పజిల్ నెం. 12, పాతులూరు (P.O), గుంటూరు (జిల్లా) A.P.

నెం. 11 కి సొల్యూషన్ మరియు నమూనా — ముగింపు : 9-10-72.

14	17	26	21
23	24	18	12
25	22	13	18
16	15	20	27

12 నుంచి 27

నెం. 12లో పాల్గొని రు. 4,000లు గెలుపొందండి. 13 నుంచి 28 చదరుగుల అంచెలు ఎడు కూడిన 82 రాపలెను. 1 ఎంట్రీ రు. 1.00. 100 ఎంట్రీలు 80.00. 1-10-72 లోపు ముందుగా అందిన ఎక్కువ ఎంట్రీలకు పోషాలెట్. రేడియోలు మరెన్నో కన్సొలేషన్స్. ఎంట్రీలకు M.O. రశీదు జతపరచవలెను.

జయశ్రీ సాహితి పజిల్ నెం. 5 పాతులూరు (P.O) గుంటూరు (జిల్లా) A.P.

నెం. 4 కి సొల్యూషన్ (1) ఆదర్శపెళ్ళిళ్ళు (2) చిన్నారిపొపలు (3) శభాష్‌రాముడు (4) గండరగండడు. (1) ఆస్తిపరులు (2) ఉడిపంతులు (3) శభాష్‌పిల్లి (4) దత్తపుత్రుడు

నెం. 5 పజిల్.

అ			
			ర్లి
			డు
అ			

మేమే పొరపాటుగా 5, 6 అక్షరాలు ఇచ్చినందున 2 రకాల కి సొల్యూషన్స్ ప్రకటించినాము. నెం. 5 లో పాల్గొని 4,000 గెలుపొందండి. ముగింపు 29-9-72 కి సొల్యూషన్ 4-10-72. 1 ఎంట్రీ రు 1.00. 10 ఎంట్రీ 8.00. మిగతా 3 అక్షరములు పూరించండి. పూరి చిత్రము పేరు తెలుస్తుంది. మేము రిజిస్ట్రాఫీసులో నీటు చేసిన కి సొల్యూషన్‌తో మీరు పంపే ఎంట్రీ సరిపోవలెను. మిగతా నిబంధనలు మామూలే.

మహికో హెచ్-4

ఇదే! అద్భుతమైన శక్తివంతమైన హెచ్-4 ప్రత్తి విత్తనములు గల మహికో సంచి!
జాగ్రత్త! విలువైన విత్తనములు కొను ముందు మహికో హెచ్-4 విత్తనము గుర్తును పరిశీలించి కొనండి.
నాణ్యమైన విత్తనమే
మహికో
మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్సు కంపెని లిమిటెడ్,
పోస్టు బాక్సు నెం-27, జాల్నా (మ.రా.)



శ్రేష్ఠమైన అధికోత్పత్తి నిచ్చు వంకర జొన్న, వజ్ర, మొక్క జొన్న, గోధుమ మరియు బంగాళా దుంప, విత్తనోత్పత్తి ఏకైక సంస్థ.

ARMS-MHC-3172-75-TEL

డీలర్లు : మెస్సర్స్ టి. జి. లక్ష్మయ్యశెట్టి
ఏజెన్సీ డివిజన్, ఆదోని, కర్నూలు జిల్లా.

3 వారు

సహనం, సంస్కారం
గల యువతి
సాధించలేనిది
ఏముంది?
దురాశపరుల వల్ల
అల్లకల్లోలమైన
ఇంటిని-
అపోహల వల్ల
అశాంతి పాలైన
యువకుని జీవితాన్ని-
చక్కదిద్దిన
సాధారణ యువతి కథ-

పత్రికా ప్రశంసలు!!
చిత్రం ఎంతో
వేగంగా నడిచి ప్రేక్షకులకు
మంచి వినోదం కలిగిస్తుంది.
మద్దిపట్ల సూరి మాటలు,
మహదేవన్ సంగీతం బాగున్నాయి.
- ఆంధ్రప్రభ

మంచి వెరైటితో కథ ఊపిరి
సలపనంత స్పీడుతో జలపాతంలాగా
పురుకుతుంది.
అబ్బాయిగారుగా కృష్ణ,
అమ్మాయిగారుగా వాణిశ్రీ
తమ స్థాయిల్ని మరో మెట్టు
పెంచుకున్నారు.
- విశాలాంధ్ర

జి.బి.యన్. ప్రొడక్షన్స్
అబ్బాయిగారు అమ్మాయిగారు
త్రీఖిలింగ్స్

దర్శకత్వం
వి.రామచంద్రరావు B.A.(Hons)
నిర్మాత
జి.బి.నారాయణ
సంగీతం
కె.వి.మహదేవన్

VEEKAY